ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily  తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 20-03- 2025 | సంపుటి: 15 , సంచిక: 350, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### తెలంగాణ రాష్ట్ర బడ్జెట్..

# రూ.3,04,965 కోట్లు..



## ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.లక్ష కోట్లు

**ఆరు హామీలతో పాటు యువ వికాసానికి నిధులు**

**బడ్జెట్లో రైతులు, యువత, మహిళలకు ప్రాధాన్యం**

**ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం.. 12,571 కోట్లు**

**విద్యా రంగానికి పెద్దపీట.. ఎమ్మెల్యేలకూ నిధులు**

**2025-26 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి**

హైదరాబాద్, మార్చి 19(ప్రజాకలం ప్రతినిధి): రైతుకు భరోసా, బోనస్! రైతు కూలీలకు చేయూత! మహిళలకు మహాలక్ష్మి.. గృహ జ్యోతి! యువతకు రాజీవ్ యువ వికాసం! నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు.. కల్యాణ లక్ష్మి.. ఆరోగ్యశ్రీ! వెరసి.. ఎన్నికల ముందు హామీ ఇచ్చి.. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు ప్రభుత్వం బడ్జెట్లో నిధుల గ్యారెంటీ ఇచ్చింది! ఆయా పథకాలకు తగినన్ని నిధులు కేటాయించింది! విద్యకు పెద్దపీట వేసింది! ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమానికే ఐదో వంతు నిధులను కేటాయించింది! యువతకు ఉపాధి చూపుతూ.. రైతుకు 'భరోసా' కల్పిస్తూ.. మహిళల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తీర్చిదిద్దింది. సంక్షేమానికి, అభివృద్ధికి జోడు గుర్రాల తరహాలో ప్రాధాన్యమిచ్చింది! 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)ను శాసనసభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కబీ శాసన మండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం ప్రవేశపెట్టారు. మొత్తం వ్యయాన్ని రూ.3,04,965 కోట్లుగా ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. అలాగే, జీతాలు, పింఛన్లు, ఇతరత్రా ఖర్చుల వంటి నిర్వహణ పద్దు రూ.1,30,154 కోట్లు కాగా.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులిచ్చే ప్రగతి పద్దు రూ.1,74,811 కోట్లు!! ప్రస్తుత (2024-25) ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం గత ఏడాది రూ.2,91,159 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే, ఆశించిన మేర ఆదాయం రాకపోవడం, వ్యయాన్ని కూడా తగ్గించుకోవాల్సి రావడంతో ఈ బడ్జెట్‌ను రూ.2,65,934 కోట్లకు కుదించింది. అయినా.. రూ.39,030 కోట్ల (14.67%)ను పెంచి ఈ ఏడాది బడ్జెట్‌కు రూపకల్పన చేసింది. బడ్జెట్‌లో విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం, సాగునీటి పారుదల, పురపాలక- పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ రంగాలకు ప్రాధాన్యమిచ్చింది.

**గ్యారెంటీలకే లక్ష కోట్లు!**

సర్కారు ఆరు గ్యారెంటీలతోపాటు ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకే రూ.1,04,329 కోట్లను కేటాయించింది.

తరువాయి 2వ పేజీలో...



### ఆత్మీయత, మత సామరస్యానికి

# ప్రతీక ఇఫ్తార్

## - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**- టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్**

**- 1500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు**

పాలేరు మార్చి 19( ప్రజా కలం న్యూస్) పాలేరు ఏదులాపురం మున్సిపాలిటీ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### ఎస్ఎల్‌బీసీలో కన్వేయర్ బెల్టు

# పునరుద్ధరణ

**- టన్నెల్‌లో మట్టిని వేగంగా తరలించేందుకు అవకాశం**



నాగర్‌కర్నూల్, మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి జాడను కనుగొనేందుకు సహాయక చర్యలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. బుధవారం కన్వేయర్ బెల్టును పునరుద్ధరించడంతో సొరంగం లోపల పేరుకుపోయిన మట్టిని వేగంగా బయటకు తరలించే అవకాశం ఏర్పడింది. ఏడుగురి ఆచూకీ కోసం 18 విభాగాలకు చెందిన 703 మంది సిబ్బంది 24 గంటలు శ్రమిస్తున్నారు. షీర్ జోన్‌లో దాదాపు 5 వేల టన్నుల మట్టి, రాళ్లు ఉండగా ఇప్పటి వరకు లోకో ట్రైన్ ద్వారా 800 క్యూబిక్ మీటర్ల మట్టిని, టన్నెల్ బోరింగ్ యంత్రం విడి భాగాలను బయటకు తీసుకురాగలిగారు. ఈ ప్రక్రియ ఇదే స్థాయిలో కొనసాగితే మరో వారం లోపల మట్టి దిబ్బలు, రాళ్లను బయటకు తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ఆర్మీ, నేవీ విభాగాలకు చెందిన నిపుణులు పేర్కొంటున్నారు. ఎండలు బాగా ముదిరిన నేపథ్యంలో సహాయక చర్యలకు కొంత ఇబ్బంది కలిగినా దాన్ని అధిగమించేందుకు కలెక్టర్, ఎస్పీ తగిన చర్యలు తీసుకుంటున్నారు. రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన పోషకాహారం అందించడంతో పాటు ఆక్సిజన్ కొరత లేకుండా చూస్తున్నారు.

### సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో

# ఊరట



## జన్వాడ ఫాంహౌస్‌పై డ్రోన్ కేసు కొట్టివేత

**ఆ ప్రాంతం నిషేధిత జాబితాలో లేదని వెల్లడి**

**సీఎంపై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో కేటీఆర్‌పై కేసు కొట్టివేత**

హైదరాబాద్, మార్చి 19(ప్రజాకలం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2020లో నార్సింగి పోలీసులు ఆయనపై పెట్టిన డ్రోన్ ఎగరేసిన కేసును హైకోర్టు బుధవారం కొట్టివేసింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి కేటీఆర్‌కు చెందినదిగా పేర్కొంటున్న జన్వాడ ఫాంహౌస్‌పై అప్పటి మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి డ్రోన్ ఎగరేయడంతోపాటు ఫొటోలు తీశారని.. వాటిని ప్రింట్ చేసి, మీడియాకు అందజేశారనే ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కొన్నిరోజులపాటు రేవంత్‌రెడ్డి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తప్పుడు ఆరోపణలతో పెట్టిన ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. డ్రోన్ ఎగరేసిన చోటు నిషేధిత ప్రాంతమని చెప్పడానికి ఆధారాలు లేవని.. దర్యాప్తు సందర్భంగా పోలీసులు చేర్చిన అదనపు సెక్షన్లు కూడా కేసును నిరూపించేవిగా లేవని వ్యాఖ్యానించింది. ఈ మేరకు నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# దారి పొడవున త్రాగు నీరే..

## వాటర్ ట్యాంక్ నిండిపోయి వృధాగా పోయిన నీరు

**పంచాయతీ కార్యదర్శిని పర్యవేక్షణ లోపమే దీనికీ కారణం**

**వృధా అయింది మిషన్ భగీరథ నీరు కాదు బోర్ల నీరని చెప్పిన కార్యదర్శిని**

**పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించిన ఎంపీడీవో**






వికారాబాద్ జిల్లా మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి:) ఓ వైపు ఎండలు మండుతున్నాయి. మరో వైపు గోతులు ఎండుతున్నాయి.గ్రామాలల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఉన్నత స్థాయి అధికారులు చెపుతున్న కొందరు పంచాయతీ కార్యదర్శులు అవేమి మాకు పట్టవు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.అందుకు నిదర్శనం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గొల్లగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శిని ప్రవీణ.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లో మిషన్ భగీరథ నీరుతో పాటు గ్రామంలోని బోర్ల సహాయంతో కార్యదర్శుల పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్మికులు నింపుతున్నారు. కానీ గొల్లగూడ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వల్ల ఈ త్రాగునీరు ట్యాంక్ నిండినప్పుడల్లా నీరు వృధాగా పోతూనే ఉంది.ఇదే విషయం పై పంచాయతీ కార్యదర్శిని ప్రవీణ సంప్రదించగా ఈ ఒక్కరోజే నీరు వృధాగా పోయిందని, అది మిషన్ భగీరథకు సంబందించిన నీరు కాదు బోర్ల నుండి వచ్చే నీరని చెప్పడం విడురం.ఎంపీడీవో అనురాధను వివరణ కోరగా గొల్లగూడ గ్రామంలో త్రాగునీరు వృధా అయినా సమస్య తమ దృష్టికీ వచ్చిందని ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికీ సూచించామని తెలిపారు.

# ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్

**సంక్షేమానికి సమాధి.. అభివృద్ధి అడ్రస్ గల్లంతు..**

**ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన కాంగ్రెస్**

**ఓట్లేసిన పాపానికి ప్రజల్ని నిలువునా ముంచారు**

**1.60 లక్షల కోట్ల అప్పు తెచ్చి ఏం చేశారో చెప్పాలి**

**ఊసరవెల్లి ముదిరితే రేవంత్‌రెడ్డి: కేటీఆర్**



హైదరాబాద్, మార్చి 19(ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. అసమర్థతకు, పరిపాలనా వైఫల్యానికి నిలువుటద్దమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలకిచ్చిన మాటకు కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైనే బడ్జెట్‌లో దృష్టి పెట్టారని ఆరోపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. బడ్జెట్ పేదల కష్టాలను తీర్చేలా లేదని, ఢిల్లీకి మూటలు పంపేలా ఉందని అన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి 4 కోట్ల మంది ప్రజలను కాంగ్రెస్ నిలువునా ముంచిందన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు గోవిందా అని అర్థమవుతోందని, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ధ్వజమెత్తారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుందని, అదే ఊసరవెల్లి ముదిరితే రేవంత్‌రెడ్డి అవుతారని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి తెలివితక్కువతనం, నెగెటివ్ పాలిటిక్స్ వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిపోయిందని ఆరోపించారు. మీడియా ముందు రంకెలు వేయడంకాదని, అంకెలు ఎందుకు ఆగమయ్యాయో సీఎం చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.300 కోట్లు ప్రకటించి బడ్జెట్‌ను పరిమితం చేశారని విమర్శించారు. వైన్‌షాపుల్లో గౌడన్నలకు 25 శాతం రిజర్వేషన్, యాదవులకు ఆర్థిక చేయూత ప్రస్తావన అసలే లేదని, హైదరాబాద్ మహానగరం పెండింగ్ నగరంగా మారిపోయిందని ధ్వజమెత్తారు. తులం బంగారం పథకం, రైతుకూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదని, పింఛన్లు రూ.4 వేలు ఇస్తామని చేతులెత్తేశారని, దళితులను వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.

**తెచ్చిన అప్పులను ఏం చేశారు?**

రుణమాఫీ జరిగిందో, లేదో.. కాంగ్రెస్ వాళ్లకే అర్థం కావడం లేదని

తరువాయి 2వ పేజీలో...

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్..

# రూ.3,04,965 కోట్లు..

మొదటి పేజీ తరువాయి...

మొత్తం బడ్జెట్లో ఇది 34.21 శాతం కావడం గమనార్హం. ఇందులో ఆరు గ్యారెంటీ (రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యానికి బోనస్, ఆరోగ్యశ్రీ, సబ్సిడీ సిలిండర్, ఆత్మీయ భరోసా)లకే రూ.56,084 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొంది. వీటితోపాటు రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా గురుకులాలు, 100 శాతం సౌర శక్తి గ్రామాలు, ఇందిరా గిరి జల వికాసం, టూరిజం ప్రాజెక్టులు, నగరాభివృద్ధి పథకాలకూ నిధులు కేటాయించింది. నిజానికి, ఇవన్నీ కొత్త పథకాలే అయినా.. బడ్జెట్‌కు ముందే వీటిని ప్రారంభించేసింది. అందుకే, ఈ బడ్జెట్లో తొలిసారిగా నిధులు కేటాయించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందించే 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5 లక్షల మందికి ఉపాధి కల్పించడానికి ఈ బడ్జెట్లో ఆయా సంక్షేమ శాఖల ద్వారా రూ.6000 కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేసింది. అలాగే, అన్ని కులాల విద్యార్థులూ ఒకే చోట చదువుకునేలా నియోజకవర్గానికో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన సర్కారు.. ఇటీవల కొన్నిటికి శంకుస్థాపనలు కూడా చేసిన విషయం తెలిసిందే. అందుకే, వీటి నిర్మాణానికి ఏకంగా రూ.2,900 కోట్లను కేటాయించింది. గ్రామాల్లో నూటికి నూరు శాతం సౌర వెలుగులు విరజిమ్మే పథకానికి రూ.1500 కోట్లు కేటాయించింది. సీఎం రేవంత్ రెడ్డి గ్రామం కొండారెడ్డిపల్లి, కేసీఆర్ గ్రామం ఎర్రవల్లి వంటి గ్రామాలను 100 శాతం సౌరశక్తి గ్రామాలుగా మార్చాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇక, గిరిజన రైతులకు సోలార్ పంపు సెట్లను అందించే 'ఇందిర గిరి జల వికాసం' పథకానికి ఈసారి నిధులు కేటాయించింది. అయితే, రాబోయే నాలుగేళ్లలో రూ.12,600 కోట్ల ఖర్చుతో 2.1 లక్షల పంపుసెట్లను అందించే ఈ పథకానికి ఈ ఏడాది కేవలం రూ.600 కోట్లనే కేటాయించడం గమనార్హం. ఇక, బడ్జెట్‌కు ముందే అమల్లోకి తెచ్చిన మరో పథకం 'ఇందిర ఆత్మీయ భరోసా'! దీనిని ఫిబ్రవరి 26న ప్రారంభించింది. ఈ పథకం కింద వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించింది. మొదటి దశలో 18,180 మంది లబ్ధిదారులకు రూ.6000 చొప్పున అందజేసింది. ఈ పథకానికి బడ్జెట్లో తొలిసారిగా రూ.600 కోట్లను కేటాయించింది. అంటే, రాబోయే ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఈ పథకాన్ని వర్తింపజేయనుందని తెలుస్తోంది!!

**విద్యకు, ఇంటికి పెద్దపీట**

బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి, విద్యకు పెద్దపీట వేసింది. నిరుపేదలకు ఇంటిని నిర్మించి ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.12,571 కోట్లను కేటాయించింది. బడ్జెట్లో విద్యకు రూ.23,108 కోట్లు ఇచ్చింది. యంగ్ ఇండియా స్కూళ్లు, కాలేజీలు, వర్సిటీలకు కేటాయించిన నిధులు, డైట్ చార్జీలు దీనికి అదనం. అలాగే, యువతకు నియోజక వర్గానికో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇక, రూ.2000 ఆసరా పింఛనును 4000కు పెంచుతామని ప్రకటించినా.. ఈసారి బడ్జెట్లో కేటాయింపులు పెద్దగా పెంచలేదు. ఈసారి 'నగరాభివృద్ధి' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి.. దానికి వెయ్యి కోట్లు కేటాయించింది. ఈ ఏడాది ఎమ్మెల్యేలకూ భారీగానే నిధులు రానున్నాయి. స్పెషల్ డెవల్‌పమెంట్ ఫండ్, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం (సీడీపీ) కింద బీఆర్ఎస్ హయాంలో కేవలం 800 కోట్లు మాత్రమే కేటాయించగా.. ఈసారి బడ్జెట్లో ఏకంగా 3,300 కోట్లు కేటాయించడం గమనార్హం.

**మెట్రో, మూసీ, ఫ్యూచర్ సిటీ.. పీపీపీలే!**

ప్రభుత్వ ప్రాధాన్య పథకాలైన మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ తదితర పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని భావించారు. కానీ, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూ సేకరణ పరిహారానికి రూ.1,525 కోట్లు మినహా మిగిలిన వాటికి ఒక్క పైసా కేటాయించలేదు. దాంతో, వాటిని రుణాలు, పీపీపీ పద్ధతిలోనే చేపట్టనున్నారని అర్థమవుతోంది. మెట్రో రెండో దశ కింద 76.4 కి.మీ పొడవుతో 6 కారిడార్లను రూ.24,269 కోట్లను నిర్మించాలని నిర్ణయించింది. ఇందులో 30% నిధులను తాను సర్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ... దీనికి పైసా కేటాయించకపోవడం విశేషం. ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీకి ఎక్కువ నిధులు ఇస్తారనుకుంటే.. కేవలం రూ.100 కోట్లతో ప్రభుత్వం సరిపెట్టడం గమనార్హం.

**రాష్ట్రంలో నిరాశ.. కేంద్రంపై ఆశ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఆశ, నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతోంది! రాష్ట్ర సొంత ఆదాయం అంచనా వేసిన మేరకు రావడంలేదు. ఉదాహరణకు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్ను ఆదాయం రూ.1,38,181 కోట్లు అని అంచనా వేస్తే.. సవరించిన అంచనాలకు వచ్చేసరికి అదికాస్తా రూ.1,29,406 కోట్లకు తగ్గిపోయింది. అయినా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.1,45,419 కోట్లు వస్తాయని అంచనా వేశారు. ఇందుకు ప్రధాన కారణం రిజిస్ట్రేషన్ ఆదాయమే. ఈ ఒక్క శాఖలోనే దాదాపు రూ.4,400 కోట్ల ఆదాయాన్ని పెంచేశారు. తద్వారా, భూముల విలువలు, రిజిస్ట్రేషన్ చార్జీల్లో భారీ పెరుగుదల ఉండనుందని స్పష్టమవుతోంది. అలాగే, మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా దాదాపు రూ.2000 కోట్లు పెంచారు. ఇందుకు కొత్త బ్రాండ్లు రానుండడం, మద్యం వినియోగం పెరగనుండడం ఒక కారణం. వీటికితోడు చార్జీల పెంపు ఉండే అంశాన్ని కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. ఇక, పన్నేతర ఆదాయం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.35,208 కోట్లు వస్తుందని అంచనా వేశారు. కానీ, సవరించిన అంచనాల్లో దానిని రూ.25,814 కోట్లకు కుదించారు. కానీ, రాబోయే ఆర్థిక సంవత్సరానికి మాత్రం రూ.31,618 కోట్లకు పెంచేశారు. దాంతో, ఈ ఏడాది భూముల అమ్మకాలు భారీగానే ఉండనున్నాయని అర్థమవుతోంది. రాష్ట్రంలో ఆదాయం తగ్గినా కేంద్రం నుంచి వచ్చే నిధులు పెరుగుతుండడం సర్కారుకు కాస్త ఊరట. ఉదాహరణకు, బీఆర్ఎస్ సర్కారు ఉన్నప్పుడు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద భారీగా అంచనాలు వేసినా.. నిధులు తక్కువగానే వచ్చేవి. 2023-24లో వచ్చింది కేవలం రూ.9,933 కోట్లే! కానీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.21,636 కోట్లు వస్తాయని అంచనా వేసుకుంటే.. రూ.19,836 కోట్లు వచ్చాయి. గత బడ్జెట్లతో పోలిస్తే ఈ విభాగంలోనే పది వేల కోట్ల వరకూ అదనంగా రావడం విశేషం. అలాగే, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులు 2024-25 సవరించిన అంచనా 27,050 కోట్లు కాగా.. ఈసారి రూ.29,899 కోట్లు రావచ్చని అంచనా వేశారు. ఇక, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా సర్కారు భారీగానే అప్పులు చేయనుంది. బహిరంగ మార్కెట్ రుణాలుగా రూ.64,539 కోట్లు సేకరిస్తామని పేర్కొంది.

# భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు హోండెలివరీ



ఖమ్మం : శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్లకు నేరుగా చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలను హోండెలివరీ చేసే పవిత్ర కార్యానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. రాములోరి తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు వెబ్‌సైట్ లో రూ. 151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ హోండెలివరీ చేస్తుంది. ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు.... భద్రాచలం సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రాములోరి కల్యాణం కన్నులారా చూసేందుకు భద్రాద్రి వెళ్తుంటారు. సీతారాముల కల్యాణం వీక్షించిన అనంతరం తలాంబ్రాలు ఇంటికి తెచ్చుకోవడం ఆనవాయితీ. అయితే భద్రాద్రి వెళ్లకపోయినా రాములోరి కల్యాణ తలంబ్రాలు పొందేందుకు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ రాములోరి కల్యాణ తలంబ్రాలు హోండెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామ నవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు.

**టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు**

రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు.

**దాతలకు ఉచితంగా టిక్కెట్లు**

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం రామాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. రాములోరి కల్యాణం, లోక కల్యాణంగా భావిస్తారు. ప్రతీయేటా భద్రాచలం దేవస్థానంలోని మిథిలా స్టేడియంలో జరిగే ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఈ క్రమంలో స్వామివారి కల్యాణం వీక్షించేందుకు టికెట్లకోసం భక్తులు పోటీ పడుతుంటారు. అయితే, ఈసారి దాతలకు ఉచితంగా రాములోరి కల్యాణం టికెట్లు ఇవ్వనున్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా మిథిలా స్టేడియంలో సీతారాముల కల్యాణంను వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులకు శ్రీరామనవమి సందర్భంగా (ఏప్రిల్ 6న) మిథిలా స్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణంలో పాల్గొనేందుకు ఉచితంగా రెండు టిక్కెట్లు ఇస్తున్నట్లు ఈవో రమాదేవి తెలిపారు. వారికోసం ప్రత్యేకంగా ఒక సెక్టార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అయితే, మార్చి 26లోపు రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులు దేవస్థానంలో లేఖను అందజేయాలని ఈవో సూచించారు. ఏప్రిల్ 6న రాములోరి కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 4 నుంచి 7వ తేదీ వరకు దేవస్థానం తరపున కాటేజీలు, గదులు ఇవ్వలేమని, బుకింగ్ ఉండదని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఈవో కోరారు. ఇదిలాఉంటే.. తెలంగాణ ఎండోవ్‌మెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి మండా వెంకటేశ్వరరావు సీతారాముల కల్యాణానికి రూ.13వేల విలువైన 500 గ్రాముల ముత్యాల తలంబ్రాలను ఈవోకు అందజేశారు.

# రేవంత్ ధైర్యం ఏమిటీ?



హైదరాబాద్ : కొన్ని సందర్భాల్లో రాహుల్ గాంధీ – రేవంత్ రెడ్డికి కాస్త గ్యాప్ ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ.. మిగతా సందర్భాల్లో పాలు, పంచదార లాగే సాగిపోతోంది. పార్టీపై రేవంత్ రెడ్డి ఒకరకంగా పూర్తిస్థాయిలో పట్టు సాధించారని చెప్పవచ్చు. కొన్ని శాఖల మీద మాత్రం ఇప్పటికి.. ఇద్దరు ముగ్గురు మంత్రుల మీద కూడా రేవంత్ రెడ్డి పెత్తనం సాధించలేకపోతున్నారు. ఇది ఒకరకంగా ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నప్పటికీ.. అధిష్టానం ఒత్తిడి వల్లే ఇదంతా జరుగుతోందని సమాచారం.. ఇక రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా దాదాపు ఏడాది పరిపాలనను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పథకాల విషయంలో కొన్ని అమలు చేస్తున్నప్పటికీ.. మిగతా వాటికి సంబంధించి అమలు అంతంతమాత్రమే జరుగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వంపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆరోపణలు చేస్తోంది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ఇప్పుడు అమలు చేయడంలో విఫలమవుతున్నారని మండిపడుతోంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాల నుంచి పరిపాలన సాగించలేరని.. వచ్చేసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా శనివారం స్పష్టత ఇచ్చారు.. ఇప్పటికే ఏడాది పాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వచ్చేసారి జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని.. తను ముఖ్యమంత్రి అవుతానని నిండు శాసనసభ వేదికగా ప్రకటించారు. "అనుమానమే లేదు.. ఎంతో కష్టపడి ఇక్కడ దాకా వచ్చాను. నేరుగా ముఖ్యమంత్రి అయ్యాను. ఏడాదిపాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేశాను. ఇంకా నాలుగు సంవత్సరాల పాటు పరిపాలన సాగించాల్సి ఉంది. వచ్చే టర్మ్ కూడా నేనే ముఖ్యమంత్రి అవుతానని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనకు అంత కాన్ఫిడెన్స్ ఎక్కడిది? అనే ప్రశ్న తెలంగాణ రాజకీయాలలో వ్యక్తమౌతోంది. రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వపరంగా లోటుపాట్లు కనిపిస్తున్నప్పటికీ.. రెండోసారి కూడా ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితి క్షేత్రస్థాయిలో బలం కోల్పోయిందని.. కాంగ్రెస్ పార్టీ బలాన్ని అలాగే ఉంచుకుందని.. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిందని.. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే పోటీ ఉంటుందని.. అందువల్లే రేవంత్ రెడ్డి ఆ తరహా వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తన తరఫున అభ్యర్థిని పోటీలో దించలేదు. అందువల్లే రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి.. తన నాయకత్వాన్ని అధిష్టానం ముందు ఉంచి.. ముఖ్యమంత్రి అవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ రెండవ సారి కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే? తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయిన రెండవ వ్యక్తిగా రేవంత్ రెడ్డి నిలుస్తారు. ఎందుకంటే 2014, 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా కెసిఆర్ రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలపాటు పరిపాలన సాగించారు.

## ఆత్మీయత, మత సామరస్యానికి
# ప్రతీక ఇఫ్తార్

మొదటి పేజీ తరువాయి...

రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పాలేరు నియోజకవర్గంలోని ఒక్కో మసీదుకు రూ. లక్ష చొప్పున మంజూరు : మంత్రి పొంగులేటి**

మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45 మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్తాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతెన పై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ - అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై హర్షం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు**

**బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీకి ..**

**షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం**



షాద్ నగర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కుల గణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టి బిల్లులు తీర్మానం ఆమోదించిన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శంకర్ మాట్లాడుతూ.. బీసీ కుల గణన బిల్లుతో రాజకీయ, విద్య, ఉపాధి రంగాలకు దొహదపడుతుందని బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మకమని ఆనందం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అదేవిధంగా సహకరించిన అఖిలపక్ష నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరగా ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చిన నేపథ్యంలో తమందరం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీకి పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను సాధిద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా బీసీ బిల్లును తెలంగాణ సభ్యులు ఆమోదింప చేశారని ఎన్ని రాజకీయ అవంతరాలు ఎదురైనా పట్టించుకోకుండా బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని గుర్తు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బిసి బిల్లును ఆమోదింప చేశామని ఇక తరువాయి ఢిల్లీకి వెళ్లి సత్ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈ బానిస బతుకులు వద్దని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

**అసెంబ్లీలో ప్రస్తావిస్తా..** షాద్ నగర్ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో జీరో అవర్ లో ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో స్పష్టం చేశారు. ముఖ్యంగా కంసాన్పల్లి లో గల పశు వీర్య కేంద్రం అభివృద్ధి గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు 50 ఎకరాలకు పైగా స్థలం కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత గత ప్రభుత్వం కొంత నిధులు కేటాయించారని అయినప్పటికీ పశువు వీరకేంద్రం వృధాగా పడి ఉందని ఇది అమల్లోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు. త్వరగా ఆర్ఓబి పనులు పూర్తి చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని చెప్పారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం పూర్తి చర్యలు చేపట్టాలని కోరే విధంగా తాను అసెంబ్లీలో ప్రస్తావించబోతున్నట్లు తెలిపారు తనతో పాటు పెరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా ఈ అంశాన్ని లేవనెత్తేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జీరో అవర్లో ఈ విషయాలను ప్రస్తావిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, ఓబిసి చైర్మన్ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గంద్రతి బాలరాజు గౌడ్, రఘునాయక్, అగనూరు బస్వం, అనసూయ, నుశ్రత్ బేగం, సయ్యద్ ఖదీర్, ముబారక్, జంగారి రవి, నలమోని శ్రీధర్, కర్రోళ్ళ సురేందర్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...

కేటీఆర్ ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, విద్యాభరోసా కార్డు ఊసే లేదన్నారు. తమ హయాంలో ఏడాదికి రూ.40 వేల కోట్ల అప్పు చేస్తే గగ్గోలు పెట్టారని, కానీ.. ఇప్పుడు ఏడాదిలోనే రూ.1.60 లక్షల కోట్ల అప్పు చేశారని అన్నారు. ఈ మొత్తాన్ని దేనికి వినియోగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. సంక్షేమానికి సమాధి, అభివృద్ధి అడ్రస్ గల్లంతు అయ్యాయని ఆరోపించారు. వారు చేపట్టేది యువ వికాసం పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకు రూ.6వేల కోట్లను పంచి పెడతామంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమానికి పెనుముప్పులా ఉన్న ఈ బడ్జెట్‌ను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందన్నారు.

**భట్టి బడ్జెట్.. ఝూటా బడ్జెట్: హరీశ్**

భట్టి బడ్జెట్.. ఝూటా బడ్జెట్ అని.. కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ అబద్ధాలు, అతిశయోక్తులే ఉన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా గాంధీతో ప్రజలకు ఉత్తరం రాయించారని.. ఈ బడ్జెట్‌లోనూ ప్రజలకు నిరాశే మిగిలిందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇచ్చేందుకు డబ్బుల్లేవు కానీ.. అందాల పోటీల కోసం బడ్జెట్‌లో రూ.250 కోట్లు పెట్టారని ధ్వజమెత్తారు. చేయూత కింద కొత్తవారికి పింఛన్ ఇవ్వలేదని.. వస్తున్న వారిలో 1.50 లక్షల మందికి కోతపెట్టారని ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. "మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చిత్రీకరిస్తున్నారు. కాంగ్రెస్ ఆలోచనా విధానం వల్లే తెలంగాణ దివాళా తీసింది. గత బడ్జెట్‌లో ఆరు ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు.. ఒక్కటైనా పూర్తి చేశారా..? రుణమాఫీ అయిపోయినట్లు ప్రచారం చేస్తున్నారు. నా నియోజకవర్గంలో రూ.2 లక్షలలోపు ఉన్న 10,150 మందికి రుణమాఫీ కాలేదు" అని హరీశ్‌రావు అన్నారు.

# విశ్వ నగరాభివృద్ధిని బడ్జెట్ లో పూర్తిగా విస్మరించారు

## -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈసందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.... మహానగరాన్ని నలుమూలల అనుసంధానం చేస్తూ ఎంతోమంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే



హైదరాబాద్ మెట్రోకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నా మాటలు చెప్పడానికే కానీ చేతల్లో ఉండవని మరో మారు నిరూపిస్తూ హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించకపోవడం నగరవాసులను తీవ్రంగా అవమానించడమే అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసిన ఎస్.ఆర్.డి.పి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేట హేద్దేవ చేశారు. తెలంగాణను పూర్తి ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చేందుకు మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో శంకుస్థాపన చేపట్టిన మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. దీంతో నిరుపేదలకు అందాల్సిన వైద్యం మరింత ఆలస్యం కానుందని తెలిపారు. బడ్జెట్లో ఉన్న నగరాన్ని విస్మరించి ముఖ్యమంత్రి ఊహల నగరమైన ఫ్యూచర్ సిటీ కేంద్రంగా నిధుల కేటాయింపు కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను మోసం చేయడానికి ఒక ఎత్తుగడ మాత్రమేగానీ, అభివృద్ధి సంక్షేమం గురించి కాదన్నారు.



## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెలించాలి: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీకి ఏఐటీయూసీ నాయకులు పాలాభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ రంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరై వారు మాట్లాడుతూ... నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఆలస్యంగా వస్తుంది. దాని వాళ్ళ వారు ఇల్లు కిరాయిలు ఇతర నిత్యావసరాలకు ఇబ్బంది కలుగుతుంది, కనుక కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాల్ని డిమాండ్ చేశారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెలించాలని వారు గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులకు చెప్పులు, చీపురులు, మిగతా కిట్ ఇవ్వవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని అనుసరించండి X @SCRailwayindia. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

నం. Y/C.210/Halt/Notifications/2024-25, తేది: 14.03.2025

PUB/0281

భారత రాష్ట్రపతి తరఫున, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్ డివిజన్ సికింద్రాబాద్ - 500025 వారు దిగువ తెలిపిన కాలం కొరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన హాల్ట్ ఏజెంట్ ఉద్యోగం నియామకం కొరకు సంబంధిత హాల్ట్ స్టేషన్ ఉండే ప్రదేశంలో శాశ్వత నివాసితులైన వారికి ప్రాధాన్యతనిస్తూ సదరు అర్హత కలిగిన వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. సదరు హాల్ట్ ఏజెంట్ అవసరమైనట్టి హాల్ట్ స్టేషన్ వివరాలు దిగువ ఇవ్వబడినవి:

| క్ర. సం | హాల్ట్ స్టేషన్ పేరు/కోడ్ | సమీప స్టేషన్ | ఈ దిగువ స్టేషన్ల మధ్యన | సెక్షన్ | కాంట్రాక్ట్ కాలం |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీనివాస నగర్ (SHAN) | మాసాయిపేట్ | మాసాయిపేట్ నుండి వడియారం | సికింద్రాబాద్ - ముద్ఖేడ్ | (5) ఐదు సంవత్సరాలు |
| 2 | అల్వాల్ (ALW) | బోలారం | మాల్కజ్‌గిరి నుండి బోలారం | సికింద్రాబాద్ - ముద్ఖేడ్ | |
| 3 | బోలారం బజార్ (BOZ) | బోలారం | మాల్కజ్‌గిరి నుండి బోలారం | సికింద్రాబాద్ - ముద్ఖేడ్ | |
| 4 | అప్పయ్‌పల్లి (APMR) | గజ్వేల్ | మనోహరబాద్ నుండి గజ్వేల్ | మనోహరబాద్ - సిద్దిపేట | |
| 5 | నాచారం (NCRM) | మనోహరబాద్ | మనోహరబాద్ నుండి గజ్వేల్ | మనోహరబాద్ - సిద్దిపేట | తాత్కాలిక స్టేషన్లు బ్లాక్ స్టేషన్లుగా కమిషన్ చేసే వరకు |
| 6 | లకుడారం (LKDM) | గజ్వేల్ | గజ్వేల్ నుండి సిద్దిపేట | మనోహరబాద్ - సిద్దిపేట | |
| 7 | దుద్దెడ (DDDA) | సిద్దిపేట | గజ్వేల్ నుండి సిద్దిపేట | మనోహరబాద్ - సిద్దిపేట | |
| 8 | కున్సి (KUSI) | మగనూర్ | మగనూర్ నుండి కృష్ణ | దేవరఖద్ర - కృష్ణ | (5) ఐదు సంవత్సరాలు |
| 9 | దసరా దొడ్డి (DDDI) | మగనూర్ | జక్లేర్ నుండి మగనూర్ | దేవరఖద్ర - కృష్ణ | |

**ఎలా దరఖాస్తు చేయాలి:** దిగువ తెలిపిన ప్రదేశంలో ఉంచిన డ్రాప్‌బాక్స్‌లో అన్ని విధాలుగా మరియు అన్ని ఎన్‌క్లోజర్లతో పూర్తిచేసిన దరఖాస్తులు తప్పనిసరిగా సీల్‌వేసి వేయగలరు

| | |
|---|---|
| చిరునామా ప్రదేశం | టెండర్ హాల్, DRM/HYBs కాంపౌండ్ ఓల్డ్ ఆర్‌పిఎఫ్ కార్యాలయం, హైదరాబాద్ భవన్‌కు ఆనుకొని, సికింద్రాబాద్ -500025 |
| తేది | 28.03.2025 |
| సమయం | 10.00 గం.ల నుండి 12.00 గంటల వరకు |

**గమనిక:**

1. 28.03.2025న 12.00 గం.తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు.
2. పై టెండరుకు సంబంధించి ఏవేని స్పష్టీకరణలు మరియు వివరాల కొరకు మీరు సంకోచం లేకుండా డివిజనల్ రైల్వే మేనేజర్(కమర్షియల్) హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్- 500025 వారిని ఏదేని పని రోజున కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చును.
3. దరఖాస్తులను దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్ (www.scr.indianrailways.gov.in) నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

A0352 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్




# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ 342 సర్వేనెంబర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో గాజులరామారం సర్కిల్ గాజులరామారం గ్రామం సర్వేనెంబర్ 342 అక్రమంగా పట్టపగలు గదుల నిర్మిస్తున్నారు. ఇక్కడి రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు అమ్మి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న భూ అక్రమంగా దారులపై కేసులు పెట్టకపోవడమే ఎందుకు నిదర్శనం అని స్థానికులు వాపోయారు. 307 సర్వే నెంబర్లు రాత్రికి రాత్రి అదనపు గదులు నిర్మిస్తూ దర్జాగా కార్లపై తిరుగుతున్నారని స్థానికులు విమర్శలు చేశారు. ప్రభుత్వ స్థలాల్లో



అక్రమంగా అదనపు గదులు నిర్మిస్తే చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పై అధికారులు కలుగజేసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వము

## విద్యా రంగానికి అరకొర నిధుల కేటాయింపు పట్ల బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) నిరసన

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ విద్యారంగం పట్ల పూర్తి నిర్లక్ష్యము చేసింది. మాటలు మాట్లడినంతగా చేతలు లేకపోవడం విచారకరం. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు అధ్వాన్న స్థితిలో ఉన్నవి. గత పాలకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించి మేం అధికారంలోకి వస్తే ప్రభుత్వ బడులకు మహర్దశ తీసుకువస్తామని ఇకనుండి బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, గత సంవత్సరం 2024-25 లో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 7.3% మాత్రమే నిధులు కేటాయించడం జరిగింది. అందుకు రాష్ట్రంలోని విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు ఈ నిధులు ఏమాత్రం సరిపోవని ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో 15% తగ్గకుండా నిధులు కేటాయించాలని మేధావులు, విద్యావేత్తలు, బాలల హక్కుల సంఘాలు ధర్నాలు, ర్యాలీలు, సెమినార్ లు, మీడియా సమావేశాల ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కానీ ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా 3,04, 965 కోట్ల మొత్తం బడ్జెట్ లో విద్యకు కేటాయించింది 23,108 కోట్లు మాత్రమే. గత బడ్జెట్ లో విద్యారంగానికి: 21,292 కోట్లు(7.3%) కేటాయిస్తే ఈ బడ్జెట్లో గత బడ్జెట్ కంటే 1,816 కోట్లు మాత్రమే అదనంగా అనగా రూ. 23,108 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. గత బడ్జెట్లో 7.3% కేటాయిస్తే, ఈ బడ్జెట్లో 7.57% మాత్రమే నిధులు కేటాయించడం జరిగింది. అనగా 0.26 శాతం మాత్రమే అదనంగా కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ బడుల వసతుల కల్పనలో జాతీయస్థాయిలో 36 రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం 32వ స్థానంలో ఉందని, నాణ్యమైన విద్య, సమర్థవంతంగా బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని రాష్ట్ర ప్రభుత్వము నియమించిన తెలంగాణ విద్యా కమిషన్ తెలిపింది. మరి అలాంటి పరిస్థితుల్లో కమీషన్ రిపోర్టును కూడా పరిగణన లోనికి తీసుకోకుండా నేడున్న ప్రభుత్వ బడుల స్థితిని మెరుగు పరిచే విధంగా ఈ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యకు నిధుల కేటాయింపు జరుగలేదు. దాదాపు 650 గురుకులలకు నేటికీ స్వంత భవనాలు లేవు. అనేక పాఠశాలలు అధ్వాన్న స్థితిలో ఉన్నవి. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్ ఎడాదికేడాదు పెరుగుతుంది. విద్యకు అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఈ పాఠశాలల పట్ల నమ్మకం విశ్వాసం కల్పించాల్సిన ప్రభుత్వము విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని బాలల హక్కుల సంక్షేమ సంఘం తీవ్ర నిరసన తెలుపుతుంది. ఇలాంటి చర్యలవల్ల రాష్ట్ర ప్రజలని ప్రైవేట్ విద్య వైపు నెడుతున్నట్లు ప్రభుత్వ విధానాలు ఉన్నాయనిపిస్తుంది. ప్రయివేట్ కార్పోరేట్ విద్యాసంస్థల మీద ప్రభుత్వ నియంత్రణ ఉందా! అనే సంశయం కలుగుతుంది. ప్రయివేట్ స్కూళ్ళల్లో విచ్చల విడి ఫీజులను నియంత్రించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకు ఇప్పుడు కేటాయించిన నిధులు సరిపోవు. బడ్జెట్లో విద్యారంగానికి తామే ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా 15% నిధులు కేటాయించాలని కోరుతున్నాము.



ఇంజమూరి రఘునందన్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం(BHSS)

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్న ప్రసాదం వితరణ

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

శామీర్ పేట / మార్చి 19 ( ప్రజా కలం ప్రతినిధి) : శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వద్ద ఉప్పరపల్లి కి చెందిన పెన్నార్ కంపెనీ యజమాని చంద్రశేఖర్ అమెరికాలో ఉంటున్న తన కూతురు సాయి లావణ్య, అల్లుడు కౌశిక్ లు అన్నదానం చేపట్టారు. సాయి లావణ్య జన్మదినం సందర్భంగా ఈ అన్నదానం



చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే శామీర్ పేటకు చెందిన గడియారం మురళీధర్ శర్మ కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం అందజేశారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## గండిమైసమ్మలో తెలంగాణ రుచులు రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గండిమైసమ్మలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రుచులు రెస్టారెంట్ ను బుధవారం ప్రారంభించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ రెస్టారెంట్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి తెలంగాణ రుచలను రుచిచూస్తూ నాయకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కస్టమర్ల మన్ననలు పొందే విధంగా భోజనాలు అందించాలన్నారు. రుచులు చూసే కస్టమర్లు పెరుగుతారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నేమూరి రాములు గౌడ్, రాము గౌడ్, సదానందం, కావలి గణేష్, మల్లేష్ యాదవ్, మైసగారి శ్రీనివాస్ , కుమార్ యాదవ్, సాధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరాగాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునః ప్రారంభోత్సవంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.... శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునః ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తుర్కపల్లి, మార్చి 19(ప్రజా కలం ప్రతినిధి)

కామారెడ్డి డిక్లరేషన్ బీసీ కుల గణన ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తుర్కపల్లి మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలల్లోనే 42% బిసి కులగనన, ఎస్సీ వర్గీకరణ చేసి అసెంబ్లీలో రెండిటికి ఆమోదం తెలిపినందుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు .10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కెసిఆర్ ప్రభుత్వం బీసీలను పట్టించుకున్న పాపానికి పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎప్పుడు పేదవారికి అండగా ఉంటుందని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల నాయకులు ఏలుగల ఎంకన్న మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్ ఆలేరు వ్యవసాయ శాఖ డైరెక్టర్ పట్టు నాయక్, జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ దేవురుప్పల ఐలయ్య, జిల్లా కార్యదర్శి పవన్, ఎన్ ఎస్ యూ ఐ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది నిఖిల్ గౌడ్ మాజీ ఎంపిటిసి మోహన్ బాబు మండల బీసీ సెల్ కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ తుర్కపల్లి మండల యూత్ అధ్యక్షులు వల్లెపు రమేష్, ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్ ఇంద్రపాలకృష్ణ, నాగాయపల్లి శివరాములు, గుర్రాల కనకరాజు, రాగుల శ్రీనివాస్ కిషన్ బేతాళ సాయి తదితరులు పాల్గొన్నారు





గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యత దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి: 9849007793, 9121348522
మెట్‌పల్లి: 95535 39999
రుద్రంగి: 86888 05981
ఖుగ్గారం: 99897 94948
గోదావరిఖని: 99899 35750
సిరిసిల్ల: 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, మార్చి 20, 2025




## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకుల పాలాభిషేకం**



జగిత్యాల ప్రతినిధి మార్చి 19 (ప్రజా కలం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్ కు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, నాయకులు మధు, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ తో పాటు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ పిల్లల పంపిణీ



భీమారం మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి భీమారం మండలం వెంకట్రావుపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో jirds స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు ఎమ్మార్వో రవి కిరణ్, మేడిపల్లి ఎంపీడీవో పద్మజ, భీమారం ఎంపీడీవో నీరజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి. జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ ఉపాధి హామీ ఈసీ నవీన్, ప్రధానోపాధ్యాయులు రవీందర్. సెక్రటరీ ప్రవీణ్, స్థానిక నాయకులు కొత్తపల్లి అజయ్, ఉత్తం అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి చెట్ల కళ్యాణ మహోత్సవం



రుద్రంగి, మార్చి 19, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని తుర్పువాడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మామిడి చెట్లకు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులంతా కలిసి మామిడి చెట్లకు వేదమంత్రాలతో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ.. ముదిరాజుల కులవృత్తి అయిన మామిడి తోటల పెంపకంలో భాగంగా నూతన చెట్లకు కళ్యాణం చేయడం గత కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తుందని ఇందులో భాగంగా నేడు తుర్పు వాడ ముదిరాజ్ సంఘ సభ్యులు అందరూ కలిసి చెట్లకు కళ్యాణం చేయడం జరిగిందని తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సంవత్సరం మామిడి చెట్లు బాగా కాసి మంచిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి



మేడిపల్లి మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి) మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన వృద్ధుడు గడ్డం బుచ్చిరెడ్డి వయస్సు (93 )సంవత్సరాలు గత కొంతకాలంగా క్రితం హైడ్రోసిల్ ఆపరేషన్ అయినా నొప్పులు తగ్గకపోవడంతో పాటు గత రెండు సంవత్సరాల క్రితం భార్య కూడా చనిపోవడంతో మానసికంగా బాధపడుతూ ఇంట్లోనే పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం చనిపోయాడు మృతుడికి ఒక కొడుకు ఒక కూతురు సంతానం మృతుడి కొడుకు గడ్డం గంగారెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై జి. శ్యాంరాజ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా

# విద్యాబోధన ఎంతో ఉపయోగకరం

మేడిపల్లి మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ రాజేష్.తొంబర్రావుపేట ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిల పెంపుదల కోసం కంప్యూటర్ ల్యాబ్ ను జగిత్యాల జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రాజేష్ మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మీ నరసయ్య ప్రారంభించరు విద్యార్థులలో అభ్యసనా స్థాయిలను పెంపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లాలోని 21 పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ సహకారంతో బోధనను ప్రారంభించిందని, ఈ బోధన చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా వారి స్థాయిలకు అనుగుణంగా అవసరమైన కృత్యాలను అందిస్తుందని, ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వారి అభ్యసన స్థాయిలను పెంపొందించుకోవాలని, గౌరవ జగిత్యాల జిల్లా విద్యాధికారి గారి ఆదేశానుసారం ఉన్నత పాఠశాల పరిధిలో గల వివిధ ప్రాథమిక పాఠశాలల్లో




ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులు నూతన విధానాలను అలవర్చుకునే విధంగా ప్రోత్సహించాలని, రానున్న పరిస్థితులకు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ రాజేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అబ్దుల్ హమీద్ గారు, తొంబరావుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్ గారు, పంచాయతీ కార్యదర్శి శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



భీమారం మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ అసెంబ్లీ లో బీసీ, ఎస్సి రిజర్వేషన్ బిల్లు లను స్వాగతిస్తూ భీమరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించరు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టపాకాయలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాహుల్ గాంధీ గారు ఆనాడు కామారెడ్డి డిక్లరేషన్లు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో ప్రభుత్వం వచ్చిన కేవలం 15 నెలల కాలంలోనే కులగణను జరిపి బీసీ జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు పెంచడాన్ని బిసి ప్రజలు వర్షం వ్యక్తం చేశారు అలాగే చేవెళ్ల డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా ఎస్సీ వర్గీకరణ గురించి గత 30 సంవత్సరాల నుండి జరుగుతున్న పోరాటాలను గుర్తించి నేడు ఏబీసీడి వర్గీకరణ చేసి తీర్మానం ఆమోదం తెలిపినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పల కొమురయ్య, తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, బీసీ సెల్ అధ్యక్షులు ముంజకిషన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి గణేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్ కుమార్, మార్కెట్ కమిటీ సభ్యులు సురకంటి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి సీనియర్ నాయకులు నర్సింగరావు, గంట గంగరాజం, చెక్కపల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్ గౌడ్, బాలసాని లహరిక మారుతి, పిడమల్ల గంగాధర్, చెక్కపల్లి శంకర్, ఎండి నిజాముద్దీన్, పెద్దులు, చెక్కపల్లి ప్రభాకర్, గుగ్గిల గంగారం, పుట్ట రాజేందర్, అవ సాగర్, అట్లగట్ట ప్రేమ్, చేట్పల్లి నాగరాజు, ఎర్ర రాజేష్,ఎండి హైమద్, భూమేష్,ఎర్ర రవి తదిరులు పాల్గొన్నారు

# పోలీస్ సమస్యల పరిష్కారంకే "దర్బార్"

**- పోలీసు విధుల్లో నిర్లక్ష్యం వద్దు**
**- అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం**
**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

గోదావరిఖని, మార్చి 19: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బుధవారం "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఒక్కొక్కరితో మాట్లాడి సమస్యలను, వినతిలను అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలీస్ కు మంచిపేరు కు రావాలని పేర్కొన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందనీ, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు, మీ కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.



## జిఎం చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ ప్రధానం..

గోదావరిఖని, మార్చి 19: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని, సింగరేణి హై స్కూల్, సెక్టర్-2 నందు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా హాల్ టికెట్స్ లను అందించారు. ఈ సంధ్భంగా జియం మాట్లాడుతూ.. మార్చి 21వ తేది పదవతరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న 59 మంది విద్యార్థులు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదివి పరిక్షలు మంచిగా రాసి స్కూల్ కు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని, ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయి కి వెల్లాలని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే వారు ముంచి పౌష్టిక ఆహారం తీసుకుంటు ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా చదివి మంచిగా



పరిక్షలు రాయాలని అన్నారు. పరీక్షల సమయంలో ఏకాగ్రతతో చదువుతూ పరీక్ష వివరంగా చక్కగా వ్రాయాలని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, అధికార ప్రతినిధి దేవరకొండ కిరణ్ బాబు, ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, పాఠశాల అధ్యాపకులు స్వర్ణలత, శశికళ, శ్రీలత, హేప్సీబా, సుజాత, శోభా రాణి, పూర్ణ చందర్, అధ్యాపక బృందం చిన్నారులు పాల్గోన్నారు.

# లక్ష్మమ్మ స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

**- మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం**
**- లక్ష్మమ్మను అభినందించిన సదాశయ ఫౌండేషన్, కరీంనగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సిబ్బంది**

గోదావరిఖని, మార్చి 19: (ప్రజా కలం ప్రతినిధి)

కరీంనగర్ కాపు వాడలో నివసించే పాత లక్ష్మమ్మ బుధవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తన మరణానంతరం నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తానని సదాశయ ఫౌండేషన్ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సంధ్భంగా కరీంనగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు




చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ఓదెల బాధ్యులు క్యాతం మల్లేశం భువనగిరి. రాజు, కరీంనగర్ బాధ్యులు రాజ కనకయ్య ల ఆధ్వర్యంలో తనఅంగీకార పత్రాలను డాక్టర్ భవాని కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం లక్ష్మమ్మకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కరీంనగర్ అనాటమీ హెడ్ డాక్టర్ భవాని, వైద్య విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి రక్తదానం

**- అత్యవసర సమయంలో అరుదుగా దొరికే రక్తాన్ని (ఓ నెగటివ్) దానం చేసి ప్రాణధాతగా నిలిచిన ముద్ర గ్రాఫిక్స్ - జక్కని కేతన్**

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19(ప్రజాకలం) పట్టణంలోని శ్రీ శ్రీనివాస హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్వేత అనే అమ్మాయికి చికిత్స నిమిత్తం ఓ నెగిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఉండగా



హాస్పిటల్ సిబ్బంది సాయి ఏనుగందుల ఉదయ్ కుమార్ కు ఫోన్ చేసి సమాచారం తెలుపగ సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత ముద్ర గ్రాఫిక్స్ యజమాని జక్కని కేతన్ కు సమాచారం ఇవ్వగా, కేతన్ వెంటనే స్పందించి వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం అందించారు.ఓ నెగటివ్ అరుదుగా దొరికే రక్తం కావడంతో అత్యవసర సమయంలో జక్కని కేతన్ హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాలలో ఇంతకముందు రక్తదానం చేశారు.ముద్ర గ్రాఫిక్స్ - జక్కని కేతన్ సేవ భావాన్ని గుర్తించి ఆర్యవైశ్య సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబద్రి, మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాం బాబు, స్నేహాలయా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోట కిరణ్, యువజన సంఘాల సభ్యులు ఉదయ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సన్మానించారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణి

మేడిపల్లి మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో SSC విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు స్టేస్ నారి సమాను పంపిణీ జరిగింది వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే మన ప్రియతమ నాయకుడు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ని స్ఫూర్తిగా



తీసుకొని 21 తేది నుండి SSC పరీక్ష రాస్తున్న విద్యార్థులకు సేవ చేయడం జరిగింది అని అన్నారు.. మేడిపల్లి మండల కేంద్రాలోని ప్రభుత్వ పాఠశాల బాలురా గురుకుల పాఠశాల కస్తూరి భా పాఠశాల మోడల్ స్కూల్ కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్ పోరుమల్ల. కట్లకుంటామేడిపల్లి కొండాపూర్ వల్లంపెల్లి కల్వకోట దమ్మనపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డీ .మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ రాజేందర్ మండల కేడిడిసీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డీ కొండాపూర్ గ్రామ అధ్యక్షులు ముస్కెం జలంధర్ గౌడ్ సోషల్ మీడియా ఇంచార్జ్ డప్పు ప్రేమ్ సాగర్ కుంటా శంకర్ పుప్పాల శ్రీధర్ అనిరెడ్డి తిరుపతి రెడ్డీ మజీద్ చిట్యాల శ్రీను సూదబోయిన రాజేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులు మార్గం నవీన్ మ్యాకల రాజు మధుకర్ ప్రణయ్ మహిళా విభాగం సుజాత విద్యార్థులు మరియు వివిధ పాఠశాలలోని అధ్యాపకులు.. వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు

# ప్రజాకలం

గురువారం, మార్చి 20, 2025


## విస్తరణ పట్ల వ్యతిరేకత

'గురూజీ గోల్వాల్కర్ భారతదేశం ఏకీకృత వ్యవస్థ కావాలని ఆకాంక్షించారు. సమాఖ్య రాజకీయ వ్యవస్థ వల్ల భారతదేశం విచ్ఛిన్నం కావచ్చని ఆయన నిజంగానే భయపడ్డారు. అంతర్గత విభేదాలు, చిన్నచిన్న తగాదాల మూలంగా ఒకటి, రెండు సందర్భాల్లో తప్ప దేశం వేలాది ఏళ్లపాటు బాహ్య దురాక్రమణలను ఎదుర్కోలేకపోయింది. ఆ కాలంలో దేశ ఐక్యత ప్రమాదంలో పడింది. భాష అనేది ఒక బలమైన భావోద్వేగమైన అంశం. స్వాతంత్య్రం తర్వాత తమిళ ప్రాంతాల్లో ప్రత్యేక ద్రవిడస్థాన్ కోసం ఉద్యమాలు జరిగాయి. భాషా రాష్ట్రాలు ప్రాంతీయ దురభిమానాలకు దారితీస్తాయని, దాని వల్ల జాతీయ ఐక్యత, సమగ్రతకు ముప్పు ఏర్పడుతుందని గోల్వాల్కర్ భావించారు. అయితే హిందీ అనేది ఒక అనుసంధాన భాషయే కాని జాతీయ భాష కాదని, బెంగాలీ, తమిళం, కన్నడ, తెలుగు, మలయాళీ మొదలైనవన్నీ జాతీయ భాషలేనని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశం ఒక దేశం కాదని, వివిధ భాషల ఆధారంగా ఉన్న జాతీయతల సమ్మేళనం అనే హానికరమైన సిద్ధాంతాన్ని కమ్యూనిస్టులు సమర్థించారు. స్టాలిన్ మొదట ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం భారత జాతీయతకు ప్రమాదం కలిగించే అవకాశం ఉన్నది.' అని ఆర్ఎస్ఎస్ మేధావి ఎస్వి శేషగిరిరావు 'ఒక సిద్ధాంతంతో నా ప్రయాణం' (మై జర్నీ విత్ ఆన్ ఐడియాలజీ) అన్న పుస్తకంలో రాశారు. శేషగిరిరావు చెప్పిన విషయాలు భారతీయ జనతా పార్టీ ఆలోచనా విధానాన్ని ప్రతిఫలింపచేస్తాయి. గత శతాబ్దపు తొలి దశాబ్దంలోనే హిందూ జాతీయవాదానికి బీజాలు పడ్డాయనడంలో సందేహం లేదు. వినాయక్ దామోదర్ సావర్కర్ (1883–1966), కేశవ్ బలిరాం హెగ్డేవార్ (1889–1940), మాధవ్ సదాశివ్ గోల్వాల్కర్ (1906–1973) అనే ముగ్గురు సిద్ధాంతకర్తల ఆలోచనా విధానమే బీజేపీకి పునాది అని వేరే చెప్పనక్కర్లేదు. సావర్కర్ రచించిన ఎసెన్షియల్స్ ఆఫ్ హిందుత్వ, గోల్వాల్కర్ రచించిన వి ఆర్ అవర్ నేషన్ హుడ్, బంచ్ ఆఫ్ థాట్స్ అనే గ్రంథాల్లో చెప్పిన విషయాలే బీజేపీ, దాని అనుబంధ సంఘాలకు చెందిన లక్షలాది కార్యకర్తలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేశాయి. కులాల ప్రాతిపదికన విడిపోయిన హిందువులు కలిసికట్టుగా ఒకే జాతిగా ముందుకు రావాలని తమ ప్రాచీన జన్మభూమిని బయటివారి కబంధ హస్తాలనుంచి విముక్తం చేయాలని సావర్కర్ తన రచనలో పేర్కొన్నారు. మరోవైపు ఒకేరకమైన సంప్రదాయాలు, ఉమ్మడి భాష, దేశ పూర్వ వైభవం, చరిత్రకు సంబంధించి ఒకేరకమైన స్మృతుల గురించి గోల్వాల్కర్ తన రచనల్లో ఉల్లేఖించారు. ఒకే మూలానికి చెందిన ఒకే సంస్కృతి క్రింద మనుగడ సాగించే జనాభా గురించి ఆయన మాట్లాడారు. ఇటాలియన్ జాతీయవాదనాయకుడు గియుసెప్పె మజిని ఆయనను ప్రభావితం చేశారు. మరాఠీలో మజిని జీవిత చరిత్రను కూడా గోల్వాల్కర్ రచించారు. గత పది సంవత్సరాలుగా నరేంద్రమోదీ ప్రభుత్వం మాట్లాడుతున్న ఒకే దేశం–ఒకే ఎన్నికలు, ఒకే దేశం–ఒకే గుర్తింపు కార్డు, ఒకే దేశం–ఒకే పన్ను, ఒకే దేశం–ఒకే పౌరస్మృతి లాంటి పదాల వెనుక ఒక ఆలోచనాధార ఉన్నది. అన్ని రాష్ట్రాల్లో ఒకే పార్టీ అధికారంలో ఉండాలనే ఉద్దేశంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేయాలని చెప్పినా, మోదీయే అంతటా సర్వాంతర్యామిగా కనపడ్డా, కులగణనను వ్యతిరేకించినా, ఆంధ్రప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూటమిలో కలుపుకున్నా ఈ ఆలోచనా విధానంలో భాగమే. రాష్ట్రాల అధికారాల్లో జోక్యం చేసుకుంటూ చట్టాలు చేయడం వెనుక ఉద్దేశం కూడా అదే. అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించినా, ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహించినా, కాశీ–తమిళ సంగమం అంటూ కార్యక్రమాలను ఏర్పాటు చేసినా ఒకే ఒక సంస్కృతీ ప్రవాహంలో భారతీయులను ఏకం చేయాలనే ఆలోచన తప్ప మరేమీ లేదు. మంగళవారం నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ లోక్‌సభలో ప్రకటన చేస్తూ మహాకుంభ్ కేవలం మతపరమైన సమ్మేళనమే కాదని, సమైక్యత, అభివృద్ధి, ఆధ్యాత్మిక జాగృతి దిశగా భారతదేశ ప్రయాణం అన్నారు. మహాకుంభ్ మన జాతీయ చేతన ఎంత గొప్పగా జాగృతం అయిందో స్పష్టం అయిందని ఆయన అన్నారు. అయితే చర్చనీయాంశమైన విషయం ఏమంటే దాదాపు వంద సంవత్సరాల సైద్ధాంతిక భూమిక ఉన్నా, పది సంవత్సరాలకు పైగా మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నా దేశాన్నంతటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకురావడంలోను, ప్రజలందర్నీ ఒకే ఆలోచనా విధానంలో భాగస్వాములను చేయడంలోను బీజేపీ, దాని అనుబంధ సంస్థలు విజయవంతమయ్యాయా అన్న విషయం చర్చించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలోనే కొన్ని దక్షిణాది రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా తమిళనాడు నుంచి వస్తున్న ప్రతిఘటనలను చూడాల్సి ఉన్నది. హిందీ భాష , నియోజకవర్గాల పునర్విభజన, నిధుల కేటాయింపులో అన్యాయం లాంటి అంశాలను ఈ రాష్ట్రాలు లేవనెత్తుతున్నాయంటే దానికీ ఒక సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్నదని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. నిజానికి కాంగ్రెస్ కూడా తొలుత దేశ వ్యాప్తంగా హిందీని అమలు చేసేందుకు ప్రయత్నించింది. గాంధీ హిందీ భాషా వ్యాప్తి ద్వారా దేశాన్ని స్వాతంత్ర్య సమరం దిశగా నడిపేందుకు ప్రయత్నించారు. తమిళనాడులో స్వాతంత్ర్యానికి పూర్వమే హిందీ వ్యతిరేక ఆందోళనలు జరిగాయి. హిందీని ఇంగ్లీషు స్థానంలో దేశ జాతీయ భాషగా నిర్ణయిస్తూ హెూంమంత్రి హెూదాలో గుల్జారీలాల్ నందా సర్క్యులర్ జారీ చేసినప్పుడే హిందీ మాట్లాడని రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తర్వాత హెూంమంత్రి గోవింద వల్లభ్ పంత్ నేతృత్వంలో ఉభయ సభలకు చెందిన 35 మంది సభ్యులతో కూడిన పార్లమెంటరీ కమిటీ కూడా హిందీని ప్రధాన భాషగా నిర్ణయించినప్పుడు కూడా తీవ్ర వ్యతిరేకత బయలుదేరింది. హిందీని బలవంతంగా రుద్దాలని ప్రయత్నించడం వల్ల హిందీకే నష్టమని రాజ్యాంగ అసెంబ్లీ సభ్యుడైన కెఎం మున్షీ లాంటి వారు కూడా అభిప్రాయపడ్డారు. 1965లో హిందీ వ్యతిరేక ఆందోళనలో తమిళనాడులో దాదాపు 70 మందికి పైగా మరణించారు. హిందీయేతర రాష్ట్రాలు కోరుకున్నంతవరకూ ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగుతుందని అప్పటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి హామీ ఇవ్వాల్సి వచ్చింది. భాషపై జరిపిన ఆందోళన మూలంగానే డిఎంకె తమిళనాడులో అధికారంలోకి వచ్చింది. ఈ రాజకీయ నేపథ్యం తెలుసు కనుకే డిఎంకె అధినేత ముఖ్యమంత్రి స్టాలిన్ అసెంబ్లీ ఎన్నికలు ఏడాది ఉండగానే జాతీయ విద్యవిధానం ద్వారా హిందీని దొడ్డిదారిన ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆందోళన మొదలుపెట్టారు. అయితే కాంగ్రెస్ హిందీని బలవంతంగా అమలు చేసే విధానాన్ని వెనక్కు తీసుకున్నా, బీజేపీ తాను హిందీని బలవంతంగా రుద్దడం లేదని చెబుతున్నా హిందీ భాష క్రమంగా అంతటా వ్యాపిస్తోంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా హిందీ ఆమోదయోగ్యత పెంచేందుకు నిరంతరం విస్తృత ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి హిందీ సినిమాలు, పాటలు, మహాభారత్, రామాయణ్‌తో పాటు హిందీ సీరియళ్లు హిందీకి ఆమోదయోగ్యత పెంచాయి. అనేకమంది దక్షిణాది ప్రజలు ఢిల్లీకి వచ్చి హిందీ రానందుకు తొలుత బాధపడినప్పటికీ వారు క్రమంగా హిందీలో పట్టు సంపాదించిన సందర్భాలున్నాయి. తనకు హిందీ, ఇంగ్లీషు రానందువల్లే ప్రధానమంత్రి కాలేదని ఒకప్పుడు కామరాజ్ వాపోయారు. కాని దక్షిణాదినేతయినా పివి నరసింహారావు చక్కటి హిందీలో ప్రసంగించేవారు. హిందీ రాకపోయినప్పటికీ ప్రధాని దేవెగౌడ కన్నడంలో హిందీ పదాలు రాసుకుని మాట్లాడేవారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్వచ్ఛమైన హిందీలో తప్ప మరో భాషలో మాట్లాడలేకపోవడం పట్ల ఇబ్బందిపడినప్పటికీ ఎంపీలకు ఆయన భాష అలవాటైపోయింది. కాంగ్రెస్ పార్టీలో ఇంగ్లీషులో మాట్లాడే అధికార ప్రతినిధులు ఉన్నప్పటికీ బీజేపీలో అలాంటి అధికార ప్రతినిధులు పెద్దగా లేకపోయినా దక్షిణాది విలేఖరులు సర్దుకుపోతున్నారు. ఈ పరిస్థితుల్లో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హిందీని వ్యతిరేకించడం, 1968లో అన్నాదురై ప్రభుత్వం ప్రవేశపెట్టిన ద్విభాషా విధానానికి ఇప్పుడు కూడా కట్టుబడి ఉంటానని చెప్పడం, కేవలం తమిళ, ఇంగ్లీషు భాషలు తప్ప హిందీ అక్కర్లేదని ప్రకటించడం వల్ల రాజకీయంగా ఎంత మేరకు ప్రయోజనం సాధించగలరా అన్న చర్చ జరుగుతోంది. తమిళనాడులో అన్నాడిఎంకె కూడా స్టాలిన్‌ను సమర్థించక తప్పని పరిస్థితి ఏర్పడింది. కాని ఇది కేవలం భాష పట్ల వ్యతిరేకత కాదని, బీజేపీ భావజాలం విస్తరణ పట్ల వ్యతిరేకత అన్న విషయం స్పష్టంగా అర్థమవుతూనే ఉన్నది. అందుకే భాషతో పాటు నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలను కూడా కొన్ని దక్షిణాది పార్టీలు లేవనెత్తుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోతోందని, నిధులు, పన్నుల పంపిణీలోనూ, ప్రాజెక్టుల కేటాయింపులోనూ దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని ఈ పార్టీలు విమర్శిస్తున్నాయి.



## ఈద్గా మైదానం పరిశీలించిన కమిషనర్



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి, మార్చి 19 (ప్రజాకలం):కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ఈద్గా మైదానాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. అల్లమయ్య గుట్ట లోని వాటర్ లీకేజ్ పనులను కూడా పర్యవేక్షించారు. రంజాన్ ప్రార్థనల కోసం ఈద్గా మైదానాల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## వేసవి లో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్త పై అవగాహన..



గోదావరిఖని, మార్చి 19: (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, రామగుండం ఏరియా హాస్పిటల్ ఎసియంవో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిడికే ఓసి 5 గని, పిపిసి ఆఫ్ లోడింగ్ క్యాంపు వద్ద "వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు" గురించి ఆరోగ్య అధికారి డాక్టర్ కె. పద్మ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ.. ఎండాకాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ యొక్క ప్రథమ చికిత్స గురించి డాక్టర్ వివరించారు. వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, మజ్జిగ నిమ్మరసం వంటి ద్రవాలు సేవించాలని, ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వేసవి కాలంలో శీతల పానీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని చెప్పారు. తాజా పళ్ళు కూరగాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, గని మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్, సీఎంఓయ్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎఐ.టియుసి పిట్ సెక్రటరీ ప్రభుదాస్, సంక్షేమ అధికారి ఫెరోజ్ ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు లు, ఉద్యోగస్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సి బిల్లు ఆమోదం పై మేడిపల్లి లో

# బైక్ ర్యాలీ సంబరాలు

మేడిపెల్లి మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి)

శాసనసభలొ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో బీసీలకు 42%రిజర్వేషన్ చారిత్రాత్మక ఎస్సి వర్గీకరణ. బిల్లుకు ఉభయసభలో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల మేడిపల్లి మండల కేంద్రంలో గౌరవ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ గారి ఆధ్వర్యంలో మిన్నంటిన సంబురాలు మరియు బైక్ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున విజయోత్సావ సంబరాలు చేసుకున్నారు .. అనంతరం వారు మాట్లాడుతూ బిసి బిల్లు ఘనత. ఎస్సి వర్గీకరణ ఘనత కాంగ్రెస్ పార్టీ కే చెల్లుతుంది అని.. ఎవరూ చేయలేని సాహసన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ చేసి చూపించారు అని..పది సంవత్సరలలో బిసి బిల్లుతో పాటు ఎస్సి వర్గీకరణ ఉసే ఎత్తాని కేసిర్ బిసి బిల్లును ఎస్సి వర్గీకరణను కేంద్రం లోని బీజేపీ పార్టీ అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తునామని అన్నరు. అలాగే మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ గారు మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణ అమలు చేస్తున్న తొలి రాష్ట్రము తెలంగాణ అని దశబ్దాలుగా జరుగుతున్న పోరాటనికి గొప్ప విజయం అని అన్నారు ఇది సున్నితమైన అంశం అని పరిష్కారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గారికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సీనియర్ నాయకులు దాసరి శంకర్ గారు మాట్లాడుతూ ఉద్యమా సమయంలో నుండి ఇప్పటి వర్గీకరణ వరకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు.. ఈ



కార్యక్రమంలొ మార్కెట్ కమిటి చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మాజీ జట్పీటీసి కుందారపు జలంధర్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డీ కేడిసీసీ మండల అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డీ మాజీ సర్పంచ్ వెలమ నవీన్ రెడ్డీ సోషల్ మీడియా ఇంచార్జ్ డప్పు ప్రేమ్ సాగర్ మండల సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య ముస్కెం జలంధర్ గౌడ్ కుంటా శంకర్ శ్రీపతి దామోదర్ కాటిపల్లి దశరథ రెడ్డీ వినయ్ రెడ్డీ ధోనిపాల శంకర్.. మాకిలి సురేష్ మండల యూత్ కాంగ్రెస్ సభ్యులు మార్గం నవీన్ మ్యాకల రాజు మధుకర్ తిరుపతి ఇదుల ప్రణయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి)

ములుగు జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో చలి వేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాల్పులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలనిఅత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి





గొల్లపెల్లి మార్చి 19 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాము పాల్గొన్నారు.వారూ మాట్లాడుతూ, రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తల్లితండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యాధికారి రాము విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి బూస జమునా దేవి, సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక నామినేషన్లు షురూ



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19 (ప్రజాకలం):పట్టణంలోని శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శి ఎన్నిక నామినేషన్ కార్యక్రమం ఈనెల 13వ తారీఖున సమావేశమై 19 తారీకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగునని నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ఎన్నికల అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కొండ మురళి నామినేషన్ వేశారు.విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ నామినేషన్ వేశారు.అనివార్య కారణాల వల్ల ఎన్నికల కమిటీ నిర్వాహకులు సంఘ భవనానికి రానందున నామినేషన్ పత్రాలను సంఘ భవనంలో వేశారు.వీరిని పలువురు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ మాజీ అధ్యక్షులు సుతాహరి గజేంద్ర భీష్మ, మేడపు అశోక్ కోడిమ్యాల వెంకటస్వామి, ఏదిలాపురం వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గుగ్గిల లక్ష్మణ్ ,రాజన్న, మాణిక్యం, కుమార్, అంది శ్రీను, శంకర్ ,రాజ గంగారాం, శ్రీనివాస్ ,వేణు,స్వామి,తిరుపతి ,భూమేశ్వర్ ,రవి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

### - సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు

### - చలివేంద్రాన్ని ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19 (ప్రజాకలం): కోర్టు ఆవరణలో వడ్డేపల్లి లక్ష్మి రాజయ్య స్మారకర్థం కోర్టుకు వచ్చే కక్షిదారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ను సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కోర్టు ఆవరణలో కక్షిదారుల కొరకు చలివేంద్రాన్ని న్యాయవాది వడ్డేపల్లి శ్రీనివాస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వేసవికాలంలో ఉండే దాహార్తిని దృష్టిలో పెట్టుకొని సామాజిక సేవలో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.



న్యాయవాదులు సామాజిక సేవలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు రాజు మహ్మద్,వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా వెంకటేశ్వర్లు, రాంభూపాల్, నరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, మహేశ్, సత్యం, వేణు, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ సిటీగా మెట్ పల్లి

### - మున్సిపల్ కమిషనర్ టీ మోహన్




మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :క్లీన్ సిటీగా మార్చేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పిస్తూ పారిశుధ్య కార్మికులు ప్రజల వద్దకు వెళ్లి తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ఇంటింటికి తెలియచేయాలని పేర్కొన్నారు. వారికి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు ఇవ్వాలని, ప్రతి ఇంటికి పారిశుధ్య పనులు చేయడానికి వెళ్లినప్పుడు కాలనీ ప్రజలకు సూచించాలని తెలిపారు. ప్రజల్లో మార్పు చేసుకుని తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త వేరు చేసి ఇస్తారని ఆశిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వీధులలో పారవేయకుండా, మురికి కాలువలలో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అంది ఇవ్వాలని వెల్లడించారు.మెట్పల్లి మున్సిపాలిటీని క్లీన్ సిటీగా చెత్త రహిత పట్టణంగా ఉండటానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్ ,వి నరేష్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, మార్చి 20, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## మాతృశ్రీ పాఠశాలలో రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19(ప్రజాకలం) పట్టణంలోని మాతృశ్రీ హైస్కూల్లో బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్ జరుపుకున్నట్లు కరస్పాండెంట్ ఇందూరి రాజకుమార్ తెలిపినారు. ఇలాంటి మంచి మంచి ఆక్టివిటీస్ తో పిల్లల యొక్క మేధాసంపత్తి మెరుగుపడుతుందని అన్నారు. ప్రిన్సిపల్ రమాదేవి ఉపాధ్యాయ బృందం, పిల్లలు అందరూ కలిసి ఈ రెడ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నర్సరీ నుంచి 9వ తరగతి వరకు రెడ్ కలర్ డ్రెస్ లో వచ్చి పాఠశాలకు ఆకర్షణీయంగా నిలిచినారు. రెడ్ కలర్ డే యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివిధ రకాల జవాబుల్ని వివరించారు. రెడ్ కలర్ ఫ్రూట్స్ అయినా క్యారెట్ బీట్రూట్, కరబూజ, రెడ్ చిల్లి రెడ్ ఉల్లిపాయలు, ఆపిల్, దానిమ్మ లాంటి వివిధ రకాల రెడ్ కలర్ కి సంబంధించిన వస్తువులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయ బృందానికి పిల్లలకి తల్లిదండ్రులకు కరస్పాండెంట్ ఇందూరి రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపినారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ములుగు జిల్లా (నాగూరు వెంకటాపురం) మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి) బీసీలకు 42% శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై మరికాల గ్రామపంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా విద్యాపరంగా, ఉద్యోగపరంగా, 42% శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, మరికాల గ్రామపంచాయతీ ప్రజల సమక్షంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమం టిపిసిసి ములుగు జిల్లా, లీగల్ సెల్ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ మరియు భద్రాచలం ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ రావుల నరేంద్ర కుమార్( నాని) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ సహాయం, యాసం రమేష్, బోట లక్ష్మీనారాయణ, బోటా పురుషోత్తం, తోట వెంకటేష్, తోట నరసింహారావు, బొల్లె బాలాజీ, గారా హరినాథ్, తోట నరసింహులు, పాణ్యం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎం వై ఫౌండషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



ఇబ్రహీంపట్నం మార్చ్ 19 ప్రజా కలం ప్రతినిధి మండలం లోని బర్దిపూర్ గ్రామానికీ చెందిన సొంతి మోహన్ యోగి ఫౌండేషన్ అధ్యక్షులు సొంతి మోహన్ యోగి బుధవారం వేములకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పి కంపాక్స్ పెన్నులు. సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ యోగి మాట్లాడుతూ పదవతరగతిలో మంచి మార్కులు సంపాధించి స్కూల్ కి, తల్లితండ్రులకి మంచి పేరు తిస్కారావాలని వర్ణిచ్చారు అలాగే రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో ఉండాలని గ్రామానికి మంచిపేరు తీసుకరావాలని చెప్పారు.

## జిల్లాలో ఎలక్షన్స్ నిర్వహణ మరియు ఓటర్ నమోదు పక్కాగా నిర్వహిస్తాం..

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**




జగిత్యాల ప్రతినిధి మార్చి 19 (ప్రజా కలం)

బుధవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఆర్డీవోలు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఎంతమంది ఓటర్స్ ఎన్ని పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి అని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఓటర్ నమోదు ప్రక్రియ ఇప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫారం 6 ఫామ్ ద్వార ఎప్పటికపుడు కొత్తగా ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఫామ్ 8 ద్వారా చిరునామా అడ్రస్ మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అన్నారు. బూత్ లెవెల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ,కలెక్టరేట్ పరిపాలన హకీమ్,ఆర్డీవోలు, మధుసుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి**

పెద్దపల్లి,మార్చి19:(ప్రజాకలం ప్రతినిధి)ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో,స్టడీ సర్టిఫికెట్,మొబైల్ నెంబర్ లతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద బీసీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసి యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాల ని,మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఆశాజనకంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

**- బడ్జెట్లో అన్ని వర్గాలకు న్యాయం - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు**

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 19 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్): : గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ఆశాజనకంగా ఉందని, ఈ సంవత్సర బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరనుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు పేర్కొన్నారు. బడ్జెట్ అనంతరం బుధవారం స్థానిక మిత్రులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. గతంలో గత ప్రభుత్వాలు కేవలం వ్యక్తిగత స్వార్థంకు మాత్రమే బడ్జెట్లు రూపొందించాయని, కానీ ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ను రూపొందించి అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ద్వారా అన్ని వర్గాలకు సమన్యాయం చేకూరనుందని పేర్కొన్నారు.



మొత్తం బడ్జెట్- రూ.3,04,965 కోట్లు కాగా ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,054 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ రూ.31,605 కోట్లు,వ్యవసాయశాఖకు రూ.24,439 కోట్లు, విద్యాశాఖ రూ.23,108 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, పశుసంవర్ధకం కోసం రూ.1,674 కోట్లు, పౌరసరఫరాల శాఖ: రూ.5,734 కోట్లు, కార్మిక శాఖ రూ.900 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ-రూ.2,862 కోట్లు, బీసీ సంక్షేమ శాఖ-రూ.11,405 కోట్లు, మైనార్టీ సంక్షేమ శాఖ-రూ.3,591 కోట్లు, పరిశ్రమల కోసం రూ.3,527 కోట్లు,ఐటీ రంగం రూ.774 కోట్లు, చేనేత రంగంరూ.371 కోట్ల చొప్పున ఇలా అన్ని రంగాలకు సమన్యాయం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఆశాజనకంగా ఉండడంతో ఇది మింగుడు పడని ప్రతిపక్ష పార్టీల నేతలు ఉద్దేశపూర్వకంగానే విమర్శించారు. ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని అభివృద్ధి, సంక్షేమం కోసం సహకరించాలని కోరారు.

## జిల్లాలో పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**




జగిత్యాల ప్రతినిధి మార్చి 19 (ప్రజా కలం)బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్య అధికారి,చీఫ్ సూపర్డింట్ వెహికల్ ఇంచార్జ్, సిట్టింగ్ స్వాడ్, ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 67,పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21,వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్ల అనుమతి లేదని అన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని.అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో , జిల్లా విద్య అధికారి రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీల హక్కులను కాపాడేందుకే 42% రిజర్వేషన్..

**- తెలంగాణ ప్రదేశ్ కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్**

ఇబ్రహీంపట్నం మార్చి 19( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్టానికి ప్రజాస్వామిక విలువలు, సామాజిక న్యాయం, సమతాహక్కులను పునరుద్ధరించిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలంగాణ ప్రదేశ్ కమిటీ సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ కట్ట యాదవ్ అన్నారు.బీసీల హక్కులను. కాపాడేందుకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న చారిత్రక నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిలో ఓ మైలురాయి. ఈ నిర్ణయం వల్ల బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగి, వారికీ సమాన అవకాశాలు అందించబడతాయి. ఇది కేవలం ఓ గౌరవ ప్రదానం కాదు, వారి హక్కులను తిరిగి ఇవ్వడమే అని.ఆయన పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మార్పు ప్రజా సంకల్పం.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను.అమలు చేస్తూ, సామాన్యుల అభివృద్ధిని.దృష్టిలో ఉంచుకుని పాలన.



కొనసాగిస్తున్నారు. బీసీల పట్ల అపారమైన ఆదరణ: రాజకీయాల్లోనూ, ప్రభుత్వ రంగాల్లోనూ బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించడానికి చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారు.తెలంగాణకు గర్వకారణం: దేశంలోనే బీసీలకు. అత్యధిక రిజర్వేషన్ కల్పించి, తెలంగాణను న్యాయసమ్మత మార్గంలో ముందుకు తీసుకెళ్తున్నారు.నిజమైన పోరాట యోధుడు: స్టూడెంట్ లీడర్గా, యువ నాయకుడి గా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, ప్రజల హక్కుల కోసం గళమెత్తిన ధైర్యశాలి" అని మనోజ్ అన్నారు.మీ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ఇంకా అనేక సామాజిక మార్పులు తెచ్చి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపేందుకు మీరు ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలంగాణ ప్రదేశ్ కమిటీ సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ కట్ట యాదవ్ పేర్కొన్నారు.

## విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.20 శాతం తగ్గిన కేటాయింపులు.

**– టీఎస్ యుటీఎఫ్**

జగిత్యాల ప్రతినిధి మార్చి 19 (ప్రజా కలం)కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం హామీకి ఆమడదూరంలో కేటాయింపు జరిగాయని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ పేర్కొన్నారు.ఈ సంవత్సరం రూ 304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ 23108 కోట్లు 7.57 శాతం గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు 7.77 శాతం అంకెల్లో రూ 1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గిందన్నారు.విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నదన్నారు.గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమేనని,ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు, బాలికలని,




వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు. విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

## పదవ తరగతి విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



ఎండపల్లి, ధర్మారం మార్చి 19 : (ప్రజాకలం ప్రతినిధి) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం పెరుకపల్లి పాఠశాల పదవ తరగతి విద్యార్థుల కు ధర్మారం ఎంఈఓ బోనగిరి ప్రభాకర్ విన్నపం మేరకు లైన్స్ క్లబ్ ధర్మారం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు భోనగిరి ప్రభాకర్ గారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు తుంమక్కి రవీందర్ శెట్టి లయన్ సభ్యులు కొత్త మోహన్ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ బి మహేందర్ పాల్గొన్నారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించిన లయన్ క్లబ్ సభ్యులకు ఎంఈఓ బోనగిరి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ జెఏసి మండల కమిటీ ఎన్నిక



గొల్లపెల్లి మార్చి 19 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలంలో తెలంగాణ ఉద్యమ జెఏసి రాష్ట్ర కార్యదర్శి ఈదుల లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర జయింట్ సెక్రటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు . ఈ ఎన్నికలో లోత్తునూర్ గ్రామానికి చెందిన బిసగొని మల్లేశంగౌడ్ మండల అధ్యక్షునిగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా చిరుత రాజయ్య,కళాకారుల మండల అధ్యక్షునిగా బొంకూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి గంగారాం లను ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన త్యాగధనులు గుర్తించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ఎంతో మంది త్యాగధనులతోనే ఈ రాష్ట్రం ఏర్పడిందని అన్నారుఈ కమిటీలో తన ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర నాయకత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నక్క శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సూరమల్ల సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు,గాజుల శ్రీనివాస్, గంటే శ్రీనివాస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మచ్చా పద్మ ,ఉపాధ్యక్షురాలు పొన్నం హేమలత,లక్కం కరుణ తదితరులు పాల్గొన్నారు

## అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పరిపాలన

**- ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర**

**- యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు**

**- తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్ - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

పెద్దపల్లి,మార్చి 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు.

**కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర..** ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు.వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు.




**యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు**

ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు.అందులో భాగంగా బడ్జెట్ లో రూ.6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు,బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.

**తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్**

రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ.3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని,గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ.6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు.ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.

**అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం...**

పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు.అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి,అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందన్నారు.అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను,విద్యార్థులను,నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను,గిగ్ వర్కర్లను,మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని పుట్ట మధూకర్ విమర్శించారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్..



ఇబ్రహీంపట్నం మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని మేడిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్. తన సిబ్బంది అయినా చైతన్య,అనిల్,సాదు నాయక్ లతో పాటు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో చెరువు కట్ట సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు మరియు ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు మొత్తంగా ఏడుగురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది పేకాట ఆడిన వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, 2 సెట్ల ప్లేయింగ్ కార్డ్స్ మరియు 12,500/- నగదు సీజ్ చేయనైనది తెలిపారు.

## ఎన్.హెచ్ నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి

- మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి
- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని,మార్చి19: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) వరంగల్-మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్,మాతా శిశు ఆరోగ్య కేంద్రం,అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు,ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంత్రి మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని,రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని,బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని,మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి.మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి విద్యార్థికి తెలుగు,ఆంగ్లం చదవడం రాయడం,కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,ఇంచార్జి తహసిల్దార్ గిరి,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు

- 23న భువనగిరి జిల్లా స్వర్ణగిరి దేవాలయంలో ఎన్నికల నిర్వహణ
- సభ్యులు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



పెద్దపల్లి,మార్చి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ బ్రాహ్మణ సహకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపెల్లి జగన్మోహనశర్మ,ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి ఆదేశానుసారం,ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 23న యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయంలో ఆదివారం టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర సంఘ అధ్యక్ష, కార్యదర్శి,కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయ సారథి ప్రకటించారు.బుధవారం విలేకరులతో విజయ సారథి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,కోశాధికారి పదవులకు జరిగే ఎన్నికల్లో వివిధ జిల్లాలకు చెందిన సంఘం సభ్యులు విధిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. సభ్యులు ఎన్నికల్లో పాల్గొని,ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## సునీత విలియమ్స్‌కు స్వాగతం




ఇబ్రహీంపట్నం మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి )

భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ 9నెలల సుదీర్ఘ విరామం తర్వాత బుధవారం భూమి మీదకు వచ్చిన సందర్భంగా వర్షకొండ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాగతాన్ని తెలియజేశారు. అంతరిక్ష పరిశోధనలో ఆమె సాధించిన విజయం ప్రతి ఆడపిల్లకి ఆదర్శం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, నవత, భారతి రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి..

### పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఇబ్రహీంపట్నం మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి )

ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.ఎస్పీ వెంట ఎస్.ఐ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.









## 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
- 10వ తరగతి పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో ఎక్కడా మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలి
- 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి19:(ప్రజాకలం ప్రతినిధి)

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు.విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్,పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా



గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని,ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని అన్నారు.పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,సంబంధిత ఇతర శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## వేధింపులు తాలలేక పురుగుల మందు తాగిన మైనర్ బాలిక చికిత్స పొందుతూ మృతి

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సిహెచ్ రవి కిరణ్

ఎండపల్లి, పెగడపల్లి మార్చి 19 : (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లి గ్రామానికి చెందినటువంటి మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు ప్రేమ పేరుతో వేధించగా అట్టి వేధింపులు తాళలేక పురుగుల మందు తాగిన బాలిక చికిత్స పొందుతూ మృతి పెగడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెగడ పల్లి మండలం రాంబద్రుని పల్లి గ్రామానికి చెందినటువంటి మైనర్ బాలిక మండలంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది ఈ క్రమంలో రాంభద్రుని పల్లి కి చెందినటువంటి బాస రాము మరియు రంగదాముని పల్లి చెందిన మరొక వ్యక్తి ఇద్దరు కలిసి మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి, ప్రేమించకపోతే పరువు తీస్తానని భయభ్రాంతులకు గురి చేయడంతో అట్టి వేధింపులు తాళలేక మైనర్ బాలిక తేదీ 15.03.2025 నాడు పురుగుల మందు త్రాగగా అది గమనించిన మైనర్ బాలిక తల్లి మొదటగా జగిత్యాలలోని శ్రద్ధ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్యం చికిత్స కోసం కరీంనగర్ లోని గుడ్ లైఫ్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతున్న క్రమంలోనే ఈరోజు అనగా తేదీ 19.03.2025 నాడు ఉదయం ఏడు గంటలకు మృతి చెందినట్లు మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు బి.ఎన్.ఎస్ మరియు ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపినారు.

## తెలంగాణ వంటకాలతో ఉగాది విందు

- గాయత్రీ విద్యార్థుల తెలంగాణ వంటకాల ప్రదర్శన
- జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి - గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

పెద్దపల్లి,మార్చి19:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) గాయత్రీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముందస్తు ఉగాది సంబరాలు అంబరాన్ని తాకాయి.ఈ సందర్భంగా లైఫ్ సైన్స్ విద్యార్థులు బుధవారం తెలంగాణ వంటకాల పరివార్‌ను ఏర్పాటు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.బీటీ బీసీ మూడవ సంవత్సరం విద్యార్థులు స్వయంగా తయారుచేసిన రకరకాల తెలంగాణ వంటకాలను ప్రదర్శించారు.వాటి పోషక విలువలు,మానవ శరీరానికి వాటి ఉపయోగాలు తెలిపే చార్ట్‌లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గాయత్రీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్,గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి రజినీ దేవి యువతరం జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన ఇంటి భోజనం తినాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా,రైతులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులకు ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం..

## 30 ఏళ్ల కల సాకారం

- పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్...దళిత సంఘాల సంబరాలు





పెద్దపల్లి,మార్చి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అణగారిన వర్గాల ఆశ,ఆవేదన, నిరీక్షణకు తెరపడింది.దశాబ్దాల పోరాటం ఎందరో ఉద్యమకారుల త్యాగఫలం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది.ఎస్సీల్లోనే విద్య,ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ,సామాజిక అంశాల్లో అసమానతలు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్న మాదిగ కులస్తుల మోముల్లో ఆనందం వికసించింది. తమ జీవితాలను త్యాగం చేసి పోరాడినందుకు, 30 ఏళ్ల కల సాకారంమైదని,ఇన్నేళ్లకైనా తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని సంబరం వ్యక్తం చేస్తున్నారు.

**పెద్దపల్లిలో..** తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జాతీయ నాయకులు మంథని సామ్యెల్ మాదిగ,రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం మందకృష్ణ మాదిగ శ్రమఫలమని, అమరుల త్యాగఫలమని అన్నారు.ముప్పై సంవత్సరాలుగా సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు,నిర్బంధాలు,అరెస్టులు, జైల్లకు వెళ్లారని, చివరకు ఉద్యమంలో ప్రాణత్యాగాలు కూడా జరిగాయని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మాదిగ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె కనకయ్య,సిరిసిల్ల శంకర్,బోసెల్లి మహేష్,అంబాల నరేష్,పెర్క సాగర్,దాసరి సతీష్,మంథని లక్ష్మయ్య,వసంత్, మాటూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్ లో...** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పలు మండల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు,బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**కాల్వశ్రీరాంపూర్ లో...** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.బాణసంచా కాల్చి,మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**జూలపల్లి లో...** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు జూలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. భాణాసంచాలు పెల్చి స్వీట్లు పంపిచేసి సంబరాలు చేసుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాగ్రెస్ ప్రజాప్రతినిదులు,నాయకులు కార్యకర్తలు,ఎస్సీ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



పాలేరు మార్చి 19 (ప్రజా కలం న్యూస్)

మందకృష్ణ మాదిగ, 30 ఏళ్ల పోరాటపలికమే ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరులకు అంకితం 59 కులాల కు సమన్యాయం జరగాలని కోరుతూ 2024 ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్ పాస్ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు మాదాసు.వెంకన్న మాదిగ అధ్యక్షతన జరిగిన పాలాభిషేకం కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదే, చిత్రపటానికి పాల భిషేకం చేయడం జరిగింది. పద్మశ్రీమంద కృష్ణ మాదిగగారి నాయకత్వంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో జాతి కోసం జాతి ప్రయోజనాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నాయకుడు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటలే కాకుండా సమాజంలో ఉ ండబడేటువంటి అన్ని వర్గాల ప్రజల కోసం ఉద్యమాలు చేసిన నాయకుడు వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమంలో నాయకులు కార్యకర్తలు ఎస్సీ వర్గీకరణ కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వర్గీకరణ కోసం వారి అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. అమరులైనారు ఎంతోమంది జైలు జీవితాలను గడిపారు నిర్బంధాలకు గురైనారు వారి త్యాగాల ఫలితమే. సమాజం లో ఉండబడే అన్ని వర్గాల ప్రజలు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించారు అందువల్లే ఈరోజు ఎస్సీ వర్గీకరణను సాధించుకున్న మాని వర్గీకరణ పోరాటంతో ఎన్నో నిర్బంధాలు అరెస్టులు అవమానాలు వీటన్నిటిని ఎదుర్కొని వర్గీకరణ సాధించుకున్నామని మనం ఇప్పుడు సాధించుకున్న వర్గీకరణ మాదిగ అమరవీరులకు అంకితం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పగిడికత్తుల వీదయ్య మాదిగ తోర్ల వెంకన్న మాదిగ పొట్ట పెంజర బాలస్వామి మాదిగ తోళ్ల సురేష్ మాదిగ వడ్లమడి ప్రసాద్ మాదిగ పల్లె పొంగు వడ్లమూడి వెంకటేశ్వర్లు భరణి చెరుకుపల్లి సురేష్ మాదిగ కుక్కల మహేందర్ ఎక్స్ ఎంపీటీసీ సోమపొంగు ఇస్సాకు మాదిగ పల్లె పొంగు బాబు మాదిగ ఏతాకుల శ్రీనాథ్ మాదిగ మాదిగ గుడిపాటి ముక్కంటి మాదిగ చామలేటి శ్రీనివాస్ మాదిగ పగటి కత్తుల శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు యువజన అధ్యక్షుని పరామర్శించిన మంత్రి పొంగులేటి

## బాధ్యులపై చట్టరీత్యా చర్యలు



పాలేరు మార్చి19( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ: ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్ కుమార్ పై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలను చట్టరీత్యా శిక్షిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కిరణ్ ను మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఎదురుపడి కాంగ్రెస్ పార్టీని ఢీకొనే సత్తా లేక వెనుక నుంచి తమ పార్టీ నాయకుల పై కొంతమంది ప్రతిపక్ష నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా మంగళగూడెంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోజడ్ల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుమారుడు బొజడ్ల రవికుమార్ ని ఓదార్చారు. పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎం.వి. పాలెం లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకకు హాజరయ్యారు. అంతకుముందు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో ఇటీవల మృతి చెందిన ధరావత్ కిషోర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

# బెజ్జోర గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాలకు పూర్తిస్థాయిలో పని

నిజామాబాద్, మార్చి 19(ప్రజా కలం న్యూస్)

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల పరిధిలో బుధవారం బెజ్జోర గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనిలో బాగంగ బాల్కొండ నియోజకవర్గంలోనే పూర్తిస్తాయి పని జరిగిన స్కూల్ గా బెజ్జోరా గ్రామం లోని పాఠశాల ఎన్నికైన శుభసాం దర్భంగా ఆ పనిని నిర్వహిం ఓచిననాకు మా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరి యు గ్రామ పెద్ద మనుషులు విద్యార్థులు సమక్షంలో నన్ను సన్మానించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు బాల్కొండ నియోజవర్గంలోనే అన్ని గ్రామాలకంటే ముందు పనిచేశావని మరియు గ్రామ స్కూల్ పనిని సొంత పనిగా బాధ్యత తీస్కొని 100% పని పూర్తి చేశావాని మాట్లాడడం జరిగింది ఇంతటి అవకాశాన్ని నాకు కలిగించినటువంటి నా కాంగ్రెస్ పార్టీకి మరియు నాపై నమ్మకం ఉంచి పనిని నాకు అప్పచెప్పినటువంటి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ అన్నగారికి మరియు మా గ్రామ పెద్దలకు పాఠశాల యాజమాన్యానికి నాయొక్క కృతజ్ఞతలు.

# నేను సైతం అంటూ రైతన్న ఏకం

**- ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం - హామీల అమలుకు చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు**

మల్లాపూర్ మార్చి 19 ( ప్రజా కలం ప్రతి నిధి)

ఈ నెల 24న నిర్వహించనున్న రైతన్నల చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం మల్లాపూర్ లో రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర,వందశాతం రుణమాఫీ అమలు,రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడి పాల్గొన్నాలని పిలుపునిచ్చారు..

**అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన అన్నదాత...**

రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు,ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు నేను సైతం అంటూ ఎవరికివారు నడుం బిగించి పంట పండించడమే కాదు తాము తలుచుకుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నారు.

**మద్దతివ్వాలని రైతు సంఘాలకు వినతి..**

రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట



పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్తో చలో అసెంబ్లీ ముట్టడి నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న రుణమాఫీ కాని రైతులు ఏకమవుతున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలంటూ పిలుపు వైరల్గా మారింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో రుణమాఫీపై నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతులంతా తరలిరావాలని కోరారు. తమ పోరాటానికి అన్ని కుల,రైతు సంఘాలు మద్దతు తెలపాలని కోరారు.

**ఈ కార్యక్రమం లో చెరుకు ఉత్పత్తి**

దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణరెడ్డి,మురళీధర్ రెడ్డి, రైతు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు డబ్బు రమేష్ మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్, కాటిపల్లి ఆదిరెడ్డి కొమ్ముల జీవన్, కళ్లెం మైపాల్, లింభారెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, గోవింద నాయక్, బండి లింగస్వామి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, భూమారెడ్డి, మల్లేష్ యాదవ్, ఎలాల జీవన్ రెడ్డి , రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**శాఖల సమన్వయంతో నిర్వాసితులకు న్యాయం చేస్తూ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి**

**మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, మార్చి 19( ప్రజా కలం న్యూస్ )

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొనిహాపరిస్థితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళ్ళు పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు వాల్ కు ఆనుకొని రోడ్డు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ



నిర్మిస్తున్నామని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రజలకు వివరిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్




పాలేరు మార్చి 19(ప్రజా కలం న్యూస్)

పాలేరు బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ,జలగం నగర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల రూపాయల వరకు(400000/-) ఆర్థిక సహాయం అందిస్తుందని భూక్యా సురేష్ నాయక్ ప్రజలకు వివరించారు.ఈ పథకం ద్వారా కనీసం 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పథకం ద్వారా 75 రకాల ఉపాధి అంశాలకు సదుపాయం కల్పిస్తుందన్నారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని తెలియ పరిచారు.ఈ పథకానికి కావాల్సిన పత్రాలు 1)ఆధార్ కార్డు 2)కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి(అన్ని కులాల వారికి) 3)ఆదాయ పత్రం 2024 నుంచి 2025 వరకు తప్పనిసరి 4)పాన్ కార్డు 5)పాస్ ఫోటో 6) లబ్ధి ధారుడి ఫోన్ నెంబర్ ముఖ్య సూచిక:-) ఒక రేషన్ కార్డు కుటుంబ సభ్యుల లో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ది:- 17/3/2025 నుండి ధరకాస్తు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించిందని అన్నారు.

ఈ పథకం ధరకాస్తు చేసుకొనుటకు చివరి తేది 5/4/2025 వరకు ఉందన్నారు.జలగం నగర్ లోని పలు సమస్యలు ప్రజలు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దృష్టికి తీసుకువెళ్తానని ప్రజలకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, ఖాజా మియా,నాగయ్య, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూటానీస్ సాంప్రదాయంలో తెలుగు మహిళామణులు

**నిజామాబాద్,మార్చి 19 (ప్రజాకలం ప్రతినిధి):**

ప్రతి దేశానికి ప్రత్యేక ధార్మిక సాంస్కృతిక సాంప్రదాయం ఉంటుంది. అట్టి సంప్రదాయమే వారి విశిష్టతకు గుర్తింపుగా నిలుస్తుంది. గత నాల్గు రోజుల నుంచి తెలుగు భారతీయులు భూటాన్ దేశ పర్యటనలో ఉన్నారు. ఇక్కడి మహిళలు ధరించే వస్త్రధారణ చాలా అద్భుతంగా ఉంది. డ్రెస్ లోని పైన ఉండే టాప్ ను "టేగో", హాండ్స్ కప్స్ "ఓంజు", ప్యాంట్ ను "కీరా" ఇవన్నీ కల్పి మొత్తం "కీరా డ్రెస్" అంటారు. పురుషులు ధరించే దానిని "ఘో" అంటారు. అయితే ఇక్కడి



పౌరులు ఎలాంటి డ్రెస్ వేయల్లో వాళ్ళ గురువు జాబ్ డ్రంగ్ జేవాంగ్ నాంగ్గెల్ గారు నిర్దేశించిన విషయం తెలుసుకున్నాం. ఈ డ్రెస్ -అప్ లో యూనిఫర్మిటీ / యూనిటీ ఉంది. దేశ ఉన్నత రాజుతో పాటు సామాన్య వ్యక్తిల మధ్య ఓకె రకమైన క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తుంది. తమ స్వయం డ్రెస్ పట్ల వారికి అంగార్భటాలు అసల్కే లేవు. అయితే బుధవారం ఉదయం "పారో సిటీ"లో తెలుగు మహిళలు భూటాన్ స్త్రీల అద్భుతమైన "కీరా దుస్తుల"ను ధరించి భూటాన్ మహిళల వలే లీనమైయ్యారు. కీరా డ్రెస్ ధరించిన వారిలో డి.సుధాదేవి, మద్దెల శాలిని, అరుణ పరందాములు, భాగ్యశ్రీ, డి.శాంతమ్మ, బి. రేణుకా, గైడ్ కుమారి తాశీ వాంగ్మో, ప్రభాషిని, జి.అనిత, శ్రీమతి కాంబ్లే, మమత మాలజీ తదితర్లు ఉన్నారు. రోజంతా సిటీలోని రివర్ లెక్ (నది పరివాహం), నేషనల్ మ్యూజియం ఆఫ్ భూటాన్, రెన్ పుంగ్ డజాంగ్ ఫోర్ట్ (పురాతన రాజుల గృహం, పరిపాలన విభాగం) అయితే ప్రస్తుతం ఈ పోర్టును ప్రభుత్వం నూతన యువ బౌద్ధ భిక్షువుల శిక్షణ కేంద్రంగా ఉపయోగంలో ఉంచినట్లు నిర్వాహకులు తెల్పారు. ఇట్టి ప్రాంతాలను తమ బి.ఎస్.ఐ కార్యకర్తలు ఉత్సాహంగా సందర్శించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నూనె కుమార్

గజ్వేల్ నియోజకవర్గం:19 మార్చి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో లబ్ధిదారులకు గుర్రాల చైతన్య 27000, ఆత్కూరి సుధాకర్ 21000, మారమైన వెంకటయ్య 18,000, తాళ్లపల్లి నరసింహులు 27,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను నూనె కుమార్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నలుగురు లబ్ధిదారులకు తెలంగాణ తొలి



ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సహకారంతో ఈ సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేయించి చెక్కులను అందజేయడం జరిగిందని, పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య బారినబడి ఆర్థికపరమైన ఇబ్బందులున్నచో వైద్యానికి అయ్యే ఖర్చులకోసం సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి ద్వారా ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందే అవకాశం ఉ న్నదని నిరుపేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో వైద్యం జరుగుతున్నప్పుడైతే ఎల్ఓసి ద్వారా ఆర్థిక సహకారమందే అవకాశం ఉన్నదని, వైద్యం పూర్తయి డిశ్చార్జ్ అయిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారమందే అవకాశం ఉన్నదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కేసీఆర్ ఆలోచన విధానంతో ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం అందడానికి అమల్లోకి తెచ్చాడన్నారు. మా మండల పేద మధ్యతరగతి లబ్ధిదారులకు చెక్కులు రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి హరీష్ రావు కి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను ప్రకాష్, ఎస్టి విభాగం అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మండల యువజన విభాగం నాయకులు తాళ్లపల్లి కిరణ్ కుమార్, కొండపాక స్వామి యాదవ్, పోతుగంటి నర్సింగారావు, గాదగోని రాకేష్ గౌడ్, కెమ్మసారం సంతోష్, మెరుగు శివకుమార్, గుర్రాల నాగయ్య, మారమైన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు అందజేసిన. సురేష్ బిజేపి నాయకులు

గజ్వేల్:19 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలంలోని జాలిగామా జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు గజ్వేల్ బిజేపి యువ నాయకులు సురేష్ తన సొంత డబ్బులతో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులు సెల్ ఫోన్ల కు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్న ఆలోచనలో ఉండాలని అన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేఎల్ఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

### యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్

### ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్

కందుకూరు, మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

కందుకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీలకు 42% రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల మరియు రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందుకు గాను గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి మరియు మన మహేశ్వరం అభివృద్ధి ప్రదాత కిచ్చన గారి లక్ష్మారెడ్డి గార్ల చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ కృష్ణ నాయక్ సీనియర్ లీడర్ అందుగుల సత్యనారాయణ కోఆర్డినేట్ అఫ్జల్ భైగ్,మార్కెట్ యార్డు డైరెక్టర్లు యుగేందర్ గౌడ్, ప్రశాంత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఉపాదక్షులు అజీజ్,సీనియర్ నాయకులు చిర్ర సాయిలు, మొహిన్, డిల్లి శ్రీధర్, నరసింహ, యాదగిరి, మీగడ శేఖర్, కృష్ణ, శ్రీశైలం, వరికుప్పల బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, కృష్ణ, కుమార్, యువజన నాయకులులిచందు. నవీన్. ఫేయాజ్, జగదీష్, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్ కుమార్, సచిన్, చెన్నయ్య, కృష్ణ కుమార్, ఆజారుద్దీన్, సురేష్, బాలు,అనిల్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి సంక్షేమ బడ్జెట్ భేష్

### ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

### మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

గత బీఆర్ఎస్ పాలనలో విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు పట్టువదలని విక్రమార్కుడు అయ్యారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,



మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీలో 2025- 26 సంవత్సరానికి రూ.3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ తెలంగాణ సంక్షేమానికి కేటాయించారని అన్నారు.ఇందులో అధికంగా ఎస్సీలకు రూ.40 వేల కోట్లు, ఎస్టీలకు రూ 17వేల కోట్లకు పైగా నిధులు కేటాయించి అట్టడుగు వర్గాలకు న్యాయం చేశారని కిచ్చెన్న హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమానికి సైతం రూ. 11.405 వేల కోట్లు, మైనార్టీలకు రూ.3.591 వేల కోట్లు కేటాయించి అన్ని వర్గాలకు సమన్యాయం జనభా ప్రాతిపదికన చేశారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని లక్ష్మారెడ్డి అన్నారు.

## బీజేపీ కార్యకర్తలను పరామర్శించిన అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రేవెల్ల యాదగిరి, దూసకంటి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయాలపాలై చికిత్స పొందుతున్నారు ఇట్టి విషయం తెలుసుకున్న.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ బుధవారం నాడు వారిద్దరిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండల బిజెపి అధ్యక్షులు యదిష్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్, మండల బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు నాగేష్, పాండు నాయక్, చిందం జంగయ్య, బొమ్మనమోని జంగయ్య, కాకి పరమేష్, శ్రీశైలం యాదవ్, ఒగ్గు శ్రీశైలం, ఆకుల నరేష్, యాదయ్య నరేష్, రాఘవేందర్, చింటూ, సాయినాథ్, గణేష్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం ఆగదు

### మహేశ్వరం జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి

### అమీర్పేట్ పద్మావతి గార్డెన్ లో నిర్వహించే జేఏసీ సభను విజయవంతం చేయాలి

మహేశ్వరం, మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం ఆగదని మహేశ్వరం జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి అన్నారు. మహేశ్వరం మండల కేంద్రం మనోహర్ కాంప్లెక్స్ లో జేఏసీ సమావేశాన్ని మహేశ్వరం జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మర్చి 21న ఉదయం 10 గంటలకు అమీర్పేట్ పద్మావతి గార్డెన్ సభ ఉంటుందని ఈ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నామని ఈ సభలో ఫ్యూచర్ సిటీలో కలపడానికి, ప్రజలను చైతన్యం చేయడం కోసం సాంస్కృతికంగా ఆటపాటలు ఉంటాయని కాబట్టి సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేధావులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు,విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని రఘుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, అందియా నాయక్, పోతర్ల దర్శన్, కాకి ఈశ్వర్ మాజీ ఎంపీటీసీ బి. దత్తు నాయక్, ఆవుల యాదయ్య, మల్లేష్ యాదవ్, కృష్ణ నాయక్, రమేష్ గోపాల్ నాయక్, పాండు నాయక్, గోపాల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో యురేనియం తవ్వకాలు

### - ఆందోళనలో స్థానికులు



నల్గొండ : పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మధ్య జరుగుతున్న ఒక కీలకమైన పోరాటంకు నల్లమల ప్రజలు సిద్ధమవుతున్నారు.తమ ఉనికి కే కాదు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెను ప్రమాదం పొంచివుందని స్పష్టం చేస్తున్నారు.నల్లమల అడవుల్లో యురేనియం నిల్వలు ఉన్నట్లు తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వం నిక్షేపాలను గుర్తించేందుకు అనుమతి ఇచ్చింది.నల్లమల అడవిలోని కుంచోని మూల నుంచి పదర వరకు మొదటి బ్లాక్లో 38 చదరపు కిలో మీటర్లు, పదర నుంచి ఉడిమిల్ల వరకు రెండో బ్లాకులో మరో 38 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నాలుగు వేల బోర్లు వేసి, నమూనాలు సేకరించేందుకు భారత అణుశక్తి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు అనుమతులు రావడంతో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ కు ఎగువభాగంలో అచ్చంపేట, అమ్రాబాద్ అటవీశాఖ అధికారులు,అణు సిబ్బంది కలిసి వారం రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రిల్లింగ్యంత్రాలు తీసుకు వచ్చేందుకు రూట్మ్యాప్ సిద్ధం చేశారు.నల్లమల అభయారణ్యం లో యురేనియం అన్వేషణ, వెలికితీత కు ప్రత్యేక హెలిక్యాప్టర్ లు రంగంలోకి దింపారు.సమీప గ్రామాల ప్రజలకు తెలియకుండానే ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఆలస్యంగా తెలుసుకున్న అ ప్రాంత ప్రజలు పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించొద్దంటు పోరాటానికి పిలుపు నివ్వడంతో యూరినియం నిక్షేపాల వెలికితీత అంశంకు తాత్కాలిక బ్రేక్ పడింది.

నల్లమల అడవులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి తూర్పు కనుమల్లో భాగం. ఇక్కడ అరుదైన వృక్ష, జంతు జాతులు ఉన్నాయి. ఈ అడవుల్లో చెంచు గిరిజనులు నివసిస్తున్నారు. ఈ అడవులు కృష్ణా నదికి నీటిని అందించే ప్రధాన వనరు. నాగార్జున సాగర్ డ్యామ్ కు ప్రధాన నీటి వనరు ఈ అడవులే. ఇక్కడ యురేనియం తవ్వకాలు జరిగితే, ఈ అడవులు, గిరిజనుల జీవనం, కృష్ణా నదిపై ఆధారపడిన లక్షలాది మంది జీవితాలు ప్రమాదంలో పడతాయి." యురేనియం వెలికితీత ఈ ప్రాంత జీవ వైవిధ్యానికి, తెలుగు జాతికి, ప్రజల ఆరోగ్యంపై కూడా ఎన్నటికీ తీరని చేటు చేస్తుందని స్థానికుల ఆందోళన.

## బెట్టింగ్ యాప్స్ ద్వారా 500 కోట్లు లూటీ చేస్తున్న సెలబ్రిటీస్!

హైదరాబాద్ : పోలీస్ డిపార్ట్మెంట్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తున్న సెలెబ్రిటీలపై చాలా తీవ్రమైన యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే హర్ష సా, బన్నీ సన్నీ యాదవ్ వంటి వారి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. త్వరలోనే యాంకర్ శ్యామల, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ విష్ణు ప్రియ టేస్టీ తేజ వంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. వీరితో పాటు రీతూ చౌదరి, కిరణ్ గౌడ్, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, ఇలా మొత్తం మీద 11 మంది టాప్ సెలబ్రిటీస్ పై కేసులు నమోదు చేసారు. వీరిపై త్వరలోనే కఠినమైన యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. చిన్న పిల్లల జీవితాలతో ఆడుకునే ఇలాంటి మహమ్మారి యాప్స్ ని ప్రమోట్ చేయడం చాలా తప్పు కదా, సెలెబ్రిటీస్ తప్పు అని తెలిసి కూడా ఎందుకు ప్రమోట్ చేస్తున్నారు అంటే, అందుకు కారణం డబ్బు.ఒక సినిమా లేదా ఒక సీరియల్ చేస్తే వీళ్లకు ఎన్ని కోట్లు వస్తాయో తెలియదు కానీ, బెట్టింగ్ యాప్స్ కి ప్రమోట్ చేస్తే 500 కోట్ల రూపాయిల వరకు సంపాదించుకోవచ్చు అట. హర్ష సాయి అలా 500 కోట్ల రూపాయిల డీల్ ని రీసెంట్ గానే కుదురించుకున్నాడట. ఇతనికి యూట్యూబ్ లో కోటి మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇక ఆ రేంజ్ లో రెమ్యూనరేషన్ డిమాండ్ చేయకుండా ఎందుకు ఉంటాడు చెప్పండి?, ఇవన్నీ పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి వెళ్లడంతో వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టారు. కేసు ఇలా నమోదు అయ్యింది, అలా ఇన్ స్టాగ్రామ్ అకౌంట్




రీతూ చౌదరి 'సే నో టూ బెట్టింగ్ యాప్స్' అంటూ ఒక వీడియో ని చేసి అప్లోడ్ చేసింది. ముందు నుండే ఇలాంటి క్యాంపైన్స్ ఎందుకు రన్ చేయలేదు?, దెబ్బ పడితే కానీ నొప్పి తెలియలేదు అన్నమాట. ఇప్పుడు దీనిపై ఫుల్ నెగటివ్ క్యాంపైన్ నడుస్తుంది కాబట్టి, ఎవ్వరూ చేయడం లేదు, భవిష్యత్తులో వేడి తగ్గిన తర్వాత మళ్ళీ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయరని గ్యారంటీ ఏమిటి. డబ్బు మనిషి చేత ఎలాంటి పనిని అయినా చేయిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసుల చర్యలు ఎలా ఉండబోతున్నాయి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారిన అంశం.

## యంత్రాలను మరమ్మత్తులు చేపించకుంటే ఓసిని స్తంభింప చేస్తాం

కరీంనగర్ : ఓపెన్ కాస్ట్ ల ద్వారా సింహభాగం ఉత్పత్తిని తీసుకుంటూ అందులో నడిచే యంత్రాలకు మరమ్మత్తులు చేపించకుండ, కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తక్షణమే యంత్రాలను మరమ్మత్తులు చేపించని యెడల ఓసిని స్తంభింప చేస్తామని ఐఎన్టియుసి ఆర్జి 2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ హెచ్చరించారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్రమ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఐ సంపత్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రటరీలు కొంగర రవీందర్,ఆకుల రాజిరెడ్డిలతో కలిసి ఆయన ఓసిపి త్రీ రిలే




ఏ లోని పలు సెక్షన్ల కార్మికులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఉత్పత్తి మీద ఉన్న ధ్యాస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో లేదని ఆయన మండిపడ్డారు×బంగారు కత్తి అని మెడ కోసుకున్నట్టు,

## వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

### పల్లపు విఘ్నేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఇబ్రహీంపట్నం,మార్చి 19(ప్రజా కలం)

2025-26 సంవత్సర బడ్జెట్ లో వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి రూ: 56 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. వడ్డెర వృత్తిదారులకు క్వారీ లపై, గుట్టలపై పూర్తి హక్కులు ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.




ప్రమాదలలో అనేక మంది వడ్డెర వృత్తిదారులు కాళ్లు, చేతులు విరిగి వికలాంగుల గా జీవితం గడుపుతు న్నారని అన్నారు. సుమారుగా 8 లక్షల కుటుంబాలు వడ్డెర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి జీవనాధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నారు. కావున సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రూ:1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇప్పటికే రాష్ట్రంలో 4000 వడ్డెర సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. వడ్డెర వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ వడ్డెర వృత్తి దారుల సంఘం కోరుతుంది. మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ యాంత్రాల కోరకు ప్రభుత్వం రూ:10లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. వృత్తి పనిలో వృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని, సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన గోవర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,మార్చి 19(ప్రజా కలం):

మంచాల మండల పరిధిలోని తన సొంత గ్రామం రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు బుధవారం తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, అవసరమైన సామాగ్రిని అందజేసిన ఎం ఎన్ ఆర్ యువసేన టీం సభ్యులు ఇటికల గోవర్ధన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.చదువుతూ ఏదైనా సాధించగలమని, చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ అన్యువల్ డే సెలబ్రేషన్ - ప్రిన్సిపల్ శ్రీదేవి

మహేశ్వరం, మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

మహేశ్వరం జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ అన్యువల్ డే సందర్భంగా సెలబ్రేషన్ నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అట పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్, శ్రీదేవి, ఉపాధ్యాయురాలు రాధిక, షీలా, విమల, లావణ్య, సంధ్య, రుక్మిణి, చైతన్య భారతి, వెంకటమ్మ, మల్లేశ్వరి, వాణి, రూప, విజయశ్రీ, జ్యోతి, మాలతి, సుశీల, దేవుల, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లకు స్కూటీలు ఇవ్వాలి

హైదరాబాద్ : శాసనమండలి లో ప్రతిపక్ష నేత మధుసూదన చారి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి. మాట తప్పడం , మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం. అన్ని వర్గాలను వంచించినట్టు విద్యార్థులను మోసం చేశారు. స్టేషన్ ఘన్పూర్ సభలో మేం ఇచ్చిన హామీలు అమలు చేయలేమని చేతులెత్తేసింది కాంగ్రెస్ పార్టీ. డిగ్రీ, ఆపై చదివే విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు సమీక్షించుకోండి. దేశంలో అనేక పార్టీలు అనేక హామీలు ఇస్తాయి..కానీ చెప్పని హామీలు సైతం అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ది మాత్రమే. ఇచ్చిన హామీలు అమలు చేయండి లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. కేసిఆర్ ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. మళ్ళీ సమస్యలకు కేంద్రంగా తెలంగాణ మారుతుంది. ఆడపిల్లలకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయ్యింది. నిన్న తులం బంగారం ఇయ్యమని శాసనమండలి సాక్షిగా చెప్పారు. నేడు ఆడపిల్లలకు స్కూటీలు ఎగ్గొట్టే పని చేస్తున్నారు. లక్ష 50 వేల కోట్ల అప్పు చేశారు హామీలు విస్మరించారు. ప్రియాంక గాంధీకి పోస్ట్ కార్డులు రాస్తున్నారు విద్యార్థినీలు. ఇప్పటికైనా ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని అన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 19.

అంగన్వాడీ కేంద్రాలను గర్భిణులు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడి కేంద్రం-3 లో ఆరు నెలలు నిండిన చిన్నారులకు



అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. చిన్నారులు అందరూ అంగన్వాడి కేంద్రం సంరక్షణలో ఉండాలన్నారు. గర్భిణీ మహిళలు మామూలు సమయంలో తీసుకునే ఆహారాన్ని గర్భిణీ సమయంలో తీసుకుంటున్నారని దానివల్లనే శిశు మరణాలు పెరుగుతున్నాయన్నారు. గర్భిణీ మహిళలు సమతుల పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. బాలింతలు, గర్భిణీ మహిళలు ప్రతిరోజు పాలు, గుడ్లు, ఆకుకూరలు, మాంసకృత్తులు, పప్పు వంటి సమతుల ఆహారాన్ని తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే పండంటి బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు. కాబట్టి గర్భిణీ, బాలింత, మహిళలు చిన్నారుల అందరికీ అంగన్వాడీ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడి ఆయా పెంటమ్మ, గర్భిణి, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:19 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)



గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన మన్నే వెంకటయ్య గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ తాడేం గణేష్ కొట్టాల మహేష్ తదితరులు వున్నారు

# కాంగ్రెస్ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

## - మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

గజ్వేల్: 19 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డితో కలసి శ్రీగిరిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తూండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు కుమార్, చిమ్మి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, వూడెం శ్రీనివాస్ రెడ్డి, సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు

## ప్రతి నెల17,500 రూపాయల జీతం

## కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీలో అవకాశాలు

**మల్కాజిగిరి,మార్చి19,(ప్రజా కలం ప్రతి నిధి):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందారని కీసర మాజీ ఉప సర్పంచ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా అన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు.

కొంగరకలాన్ లో సుమారు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో ఫాక్స్ కాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన వివరించారు. నిరుద్యోగ మహిళల దృష్టిలో పెట్టుకొని ఈనెల బుధవారం కీసర గ్రామపంచాయతీ వద్ద గల కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించామని తెలిపారు. అర్హత ఉన్న నిరుద్యోగ యువతులు,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో సుమారు 30 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు.ఎంపికైన మహిళలకు ప్రతి నెల రూ. 17,500 జీతం ఉంటుందని అందులో సుమారు రూ. 4 వేల పిఎఫ్,ఈఎస్ఐ కోసం చెల్లింపులు ఉంటాయన్నారు. కీసర నుంచి ప్రతిరోజు కంపెనీ వద్దకు ఏసీ బస్సులో రావడం పోవడంతో పాటు టీ,టిఫిన్, భోజనం వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు.ప్రతి రోజు మూడు షిఫ్టుల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ఓటీ చేసిన వారికి



రెండింతల వేతనం ఉంటుందని వివరించారు. పదవ తరగతి,ఐటిఐ, డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు,ఇంటర్మీడియట్, డిగ్రీ ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఎంపికైన మహిళలకు శుక్రవారం నుంచి కంపెనీ వద్దకు బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రస్తావన చేస్తాం

## - జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్

సంగారెడ్డి మార్చి19 ప్రజా కలం ప్రతినిది: భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థ లో ప్రధాన పాత్రులుగా పోషిస్తున్న పాలసీదారులు ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రస్తావన చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు . బుధవారం నాడు దేశ రాజధాని అయిన ఢిల్లీలో ని రామ్ లీలా మైదాన్ లో ఎల్ఐసి ఆల్ ఇండియా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెత్కర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచిందని భారత దేశంలో 14 మంది లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఎల్ఐసి పాలసీదారులు 30 కోట్ల మంది ఉన్నారని పాలసీదారులపై జిఎస్టి ని వెంటనే తొలగించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని ఆయన పేర్కొన్నారు.

దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థలు ముఖ్యంగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పార్లమెంట్లో ప్రస్తావిస్తానని సురేష్ షెట్కర్ పేర్కొన్నారు. అనంతరం జహీరాబాద్ నారాయణఖేడ్ నుంచి వెళ్లిన ఏజెంట్లతో సురేష్ శెట్కార్ తో మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా



ఏజెంట్లు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ లీయాఫీ అధ్యక్షులు విట్టల్ గౌడ్, డివిజనల్ నాయకులు మాధవరావు తోట వెంకటేశం, నాయకులు, అలకరి దుర్గయ్య, కాశీనాథ్, తుకారాం, వెంకటేశం,అశోక్, సంగారెడ్డి, మోహన్ సింగ్,రామచందర్, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజా కలం ప్రతినిధి మార్చ్ 19 మెదక్ జిల్లా మండల కేంద్రమైన రేగోడు లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనరసింహా ఆదేశానుసారం మండలంలో ఎంపిక కాబడిన సీఎం ఆర్ ఎఫ్ లబ్దిదారులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో



మండల నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, ఎక్స్ కో-ఆప్షన్ నెంబర్ చోటు భాయ్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్న సంగమేశ్వర్ గుప్తా, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వట్టిపల్లి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా మరియు ఎండి ఫాజిల్, నాయకులు నారాయణ, శివాజీ రావు, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సింహులు, జిగిర్యాల మాజీ సర్పంచ్ నర్సింలు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ దర్శన్, దశరత్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన వాసవి క్లబ్ గవర్నర్ ప్రదీప్ కుమార్

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి మార్చ్19 వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అశోక్నగర్ మరియు వాసవి క్లబ్ మనం అశోక్ నగర్ సౌజన్యంతో చలి వేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నర్ ప్రదీప్కుమార్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ (ఎం) భానూరి నర్సిములు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని ఎండాకాలంలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ పాఠశాలలలోని విద్యార్థులకు బుక్స్ మరియు పెన్నులు చిరు వ్యాపారులకు గొడుగులు మెదక్ జిల్లా రేగోడు లోని కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల మరియు మోడల్ పాఠశాలలోని విద్యార్థినిలకు సుమారు 540 వాటర్ స్టీల్ బాటిల్ పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్సి హరి శివ రామకృష్ణ, జెడ్సి నాగలక్ష్మి, జెడ్సి సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు రమేష్, వెంకటతేజ, శృతి, దీప్తి, వాసవి క్లబ్ సభ్యులు ఉన్నారు




# స్వరాజ్యం ఆశయాలను ముందుకు నడిపించాలి

ఇబ్రహీంపట్నం,మార్చి19(ప్రజా కలం)

మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు



కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా నేటి యువతరానికి ఆదర్శ ప్రాయురాలు అన్నారు. చిన్న వయసులోనే ఎర్ర జెండాను బట్టి గేరిల్ల శిక్షణ తీసుకొని సాయుధ పోరాటంలో రజాకార్లను గడగడలాడించిన ధీర వనిత అని గుర్తు చేశారు. భూమి కోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటంలో ముందు భాగాన నిలిచి ఎన్నో గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన తల్లి స్వరాజ్యం. శత్రువుల కళ్ళుగప్పి ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యూహకర్త సొంతంగా పాటలల్లి మహిళలను ఉద్యమాల వైపు మళ్లించిన చైతన్య దీప్తి. మహిళా సంఘం నేతగా ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలతో మమేకమై ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి మల్లు స్వరాజ్యం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాలలో నిరంతరం ప్రజల పక్షాన ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతీ యువకులకు ఉద్యమాలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. సాయుధ పోరాటం ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచితే నేడు ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు దార దత్తం చేస్తుందన్నారు. మల్లు స్వరాజ్యం పోరాటస్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, మూసిలయ్య, పురుషోత్తం, ఆనంద్, జంగయ్య, యాదగిరి, దశరథ, రవి, శ్రీకాంత్, మహంకాళి, స్వామి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## ‘30 ఏళ్ల పోరాట ఫలితమే... కుల గణన’

### మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చి 19.

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం వల్లనే కుల గణన బిల్లు అసెంబ్లీలో చట్టబద్ధత చేశారని రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి స్వీట్లు ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, జర్నలిస్ట్ మన్నె గణేష్, రాయపోల్ గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు స్వామి, ఉదయపూర్ గ్రామ అధ్యక్షులు కర్ణాకర్, తుడుమ్ వాల్మీకి, గణేష్, చింతకింది కనకరాజు, అయ్యగల్ల రవి, రమేష్, సాయి, కనకయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి సంచారం..

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ రేంజ్ అధికారి సందీప్ కుమార్

సిద్ధిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చి 19.

సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లికి చెందిన గల్వాని చెరువు వద్ద పులి సంచరిస్తూ రైతులకు కనిపించింది. ఓ వ్యక్తి పులి సంచారంకు సంబంధించిన వీడియో తీసి పలు గ్రూపులలో పోస్ట్ చేశాడు. దీంతో తిమ్మక్కపల్లి ప్రజలు తీవ్ర ఆందోళనల చెందుతున్నారు. ఈ విషయమై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హైమద్ హుస్సేన్‌ను అడగగా తనకు సమాచారం వచ్చిందని అక్కడికి వెళ్లి పరిశీలించామని పేర్కొన్నారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటికే రెండు గ్రామలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమాత్తం



చేశారు. దీంతొ వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు. కాగా బుధవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ తో పాటు అటవి శాఖ సిబ్బంది తిమ్మక్కపల్లిలోని గల్వాని చెరువులో పులి అడుగుల ఆనవాళ్లను గుర్తించామని సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పులి ఆచూకీ కోసం కనుగొంటామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. రాత్రి వేళల్లో వ్యవసాయ పూజ వద్ద పశువులను ఉంచరాదని. ప్రజలు కూడా బోర్లు వద్దకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత త్వరలో పులి జాడను తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## వడ్డేపల్లిలో సిసి రోడ్లు పనులు ప్రారంభించిన – రాజా గౌడ్



సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చి 19.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఎనర్జీఎస్ లో పది లక్షల సిసి రోడ్డు మంజూరయ్యాయని సిద్దిపేట జిల్లా నాయకులు రాజా గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం వడ్డేపల్లిలో సీసీ రోడ్ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, వేణు, చందు, వీరేశ, నుచ్చు రాజు, బాలరాజ్, యాదగిరి, చింటూ, శ్రీకాంత్, మహేష్, గణేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన దాతలు

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చి 19.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంసాగర్ గ్రామంలో 10వ తరగతి చదువుతున్న 38 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన రాంసాగర్ గ్రామానికి చెందిన దాతలు దండు జగన్, కసా కృష్ణ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత తీసుకురావాలని, అలాగే జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. నేటి యువత ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అంకెల గారడీ తప్ప హామీల అమలు ఎక్కడ

## ఆరు గ్యారెంటీల ఊసే లేని బడ్జెట్.... ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్....

**గజ్వేల్:19 మార్చి 2025**
**( ప్రజా కలం ప్రతినిధి)**

ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంకెల గారడీ తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎక్కడ కనబడడం లేదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో మాత్రం మొండి చేయి చూపిస్తుందని అన్నారు. ప్రజలకు నేరుగా దక్కాల్సిన సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇవాల్టి బడ్జెట్ కూడా గతంలో లాగానే అంకెలకే పరిమితమైందన్నారు. 6 గ్యారంటీలతోపాటు అనేక వర్గాల ప్రజలకు దాదాపు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడిచిన ఏ హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందన్నారు. ఈ బడ్జెట్లో సైతం వాటికి నిధులు కేటాయించకపోవడం వల్ల ఆ హామీలు ఇక నెరవేరవని స్పష్టత వచ్చింది అన్నారు ప్రజల్ని మోసగించడంలో కాంగ్రెస్ పార్టీ తర్వాతే ఇంకా ఎవరైనా అని ప్రజల పట్ల, సంక్షేమం పట్ల ఏమాత్రం పట్టింపు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అధికారంలోకి రావడం – అందిన కాడికి దోచుకోవడం తప్ప రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలి పేదలకు పంచాలనే విధానానికి ఈ ప్రభుత్వం తిలోదాకాలు ఇచ్చిందని అన్నారు. వ్యవసాయానికి పెద్ద పీట అని చెప్పి అటు రైతులని భ్రమ పెట్టి కనీసం రైతుబంధు అమలు విషయంలో కూడా రైతులకి సరైన టైములో ఇవ్వడం లేదు. మహిళలకి లక్ష కోట్ల రుణాలు అందిస్తున్నామని చెప్పి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మాత్రం ఐదు లక్షలకు దాటి ఇవ్వడం లేదు. బ్యాంకులు ఇచ్చే రుణాలు చూపించి మహిళలని మహాలక్ష్మిలను చేస్తామని ఇటు మహిళల్ని కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేస్తుందన్నారు. యువ వికాసం పేరుతో యువకుల్ని మోసగించి ఈ బడ్జెట్లో సైతం నిరుద్యోగ భృతి కి గాని యువకుల అభ్యున్నతిగాని ఎటువంటి పథకాన్ని పెట్టలేదు పెట్టిన రాజీవ్ యువశక్తిని కార్యకర్తలకు పంచుదామని బహిరంగంగానే ముఖ్యమంత్రి మాట్లాడడం నిరుద్యోగులను వహించడమే. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి ఇవాళ ఉద్యోగాల ఊసే లేకుండా బడ్జెట్ ప్రసంగం ముగించారు. ఒక యంగ్ ఇండియా స్కూల్ లకి ప్రాధాన్యమిచ్చి విద్య రంగాన్ని మొత్తం గాలికి వదిలేసారు. రియంబర్స్మెంట్లు ఇవ్వక ఇవాళ అనేక మంది విద్యార్థులు అటు కళాశాలల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయి వాటికి పరిష్కారం ఈ బడ్జెట్ లో చూపలేదు. ప్రభుత్వ వైద్య రంగానికి సరైన కేటాయింపే లేదు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సంక్షేమ పథకాలను కొనసాగించడంలో ఈ బడ్జెట్ ఎటువంటి శ్రద్ధ



చూపలేదు, ఈ బడ్జెట్ పేద ప్రజల బడ్జెట్ కాదు. గత బడ్జెట్లో చెప్పిన అనేక విషయాలు మళ్లీ ఈ బడ్జెట్లో రిపీట్ చేశారే తప్ప ఎక్కడ వాటి అమల్లో చిత్తశుద్ధి కనిపించడం లేదు రేషన్ కార్డులు ఇస్తున్నామని కథ బడ్జెట్లో చెప్పి మళ్లీ ఇవ్వాళ కూడా అదే రిపీట్ చేశారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించి నాలుగు లక్షల ఇళ్లను కడతామని గత బడ్జెట్లో చెప్పినప్పటికీ ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదు. తిరిగి మళ్లీ అదే విషయాన్ని ఈ బడ్జెట్లో ప్రస్తావించడం సిగ్గుచేటు.

# కెసిఆర్ రాజీనామా చేయాలి

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలని ముట్టడించిన బిజెపి నాయకులు







**గజ్వేల్:19 మార్చి 2025**
**( ప్రజా కలం ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు బండారి మహేష్ అధ్యక్షతన గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద బిజెపి నాయకుల వినూత్న నిరసన కార్యక్రమం. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం పాలించినటువంటి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నీళ్లు నిధులు తన ఫామ్ హౌస్ కి మళ్లించి నియామకాలు తన కుటుంబ సభ్యులకు ఇప్పించుకుని అధికారం కోల్పోగానే నమ్ముకున్న ప్రజలను నట్టేట ముంచి కెసిఆర్ మాత్రం తన ఫామ్ హౌస్లో ప్రశాంతమైనటువంటి జీవితాన్ని గడుపుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల్లో అనాధ నియోజకవర్గం ఏదైనా ఉందా అంటే అది మా గజ్వేల్ నియోజకవర్గం మాత్రమే అన్నారు. కెసిఆర్ గజ్వేల్ మొదటి ఎన్నికల్లో మా ఎమ్మెల్యే నే కదా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని గర్వంగా ఫీల్ అయ్యాము. రెండోసారి ఐదేళ్లలో అభివృద్ధి చేయలేకపోయాడు వస్తాడు అభివృద్ధి చేస్తాడు గజ్వేల్ ప్రజల కాళ్లకు ముల్లు గుచ్చితే తన పన్నుతో పీకుతాడు అని భ్రమపడ్డాము. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ తన కార్యకర్తలతో పదేళ్లలో గజ్వేల్ కి రాలేకపోయినా ఇకనుండి నెలకొక రోజైనా గజ్వేల్ కి వస్తా గజ్వేల్ లోనే ఉంటా మీ సమస్యలు పరిష్కరిస్తా అని మాయ మాటలు చెబితే రాష్ట్ర ప్రజలంతా ఛీకొట్టిన అహంకారం దింపిన గజ్వేల్ ప్రజలు మాత్రం గుండెల్లో పెట్టుకొని మూడోసారి అధికారం ఇవ్వడం జరిగింది. అప్పుడంటే ముఖ్యమంత్రి కాబట్టి తెలంగాణను బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చే పనిలో ఉన్నాడు కాబట్టి సమయం దొరకలేదు అనుకున్నాం కానీ ఇప్పుడు గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేనే కదా మరి ఇప్పుడు ఏమైంది కేసీఆర్ గజ్వేల్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలలు కావస్తున్నా ఇంతవరకు గజ్వేల్ వైపు తిరిగి చూసిన దాఖలాలు లేవన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండి అసెంబ్లీలో సైతం మా గొంతు గా మా సమస్యలు వినిపించలేదు ఇటు గజ్వేల్ కి రావు అటు అసెంబ్లీకి పోవు నీవల్ల ఏమి ఉపయోగం దొర అని ప్రశ్నించారు. ఈ భూమి మీద ఏమి పని చేయకుండా కూసుండేకాన్నే తినుకుంటా నెలకు నాలుగు లక్షల రూపాయలు జీతం తీసుకునే ఉన్న ఏకైక అరుదైన వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక కేసీఆర్ మాత్రమే అని గుర్తు చేశారు. మా పన్నులతో జీతాలు తీసుకుంటా మా సమస్యలు పట్టించుకోవు అసలు నీకు తిన్న తిండి అన్న ఎట్లా పెయిన పడుతుంది కేసీఆర్ అని అన్నారు. నీకు చేతకాకపోతే రాజీనామా చెయ్యి నాలాంటి నిరుద్యోగులు మేధావులు సమాజ సేవకులు చాలామంది ఉన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచి గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉంటార న్నారు. నాలుగు రోజులు జీతగాడు పనికి రాకపోతే వాన్ని తీసేసి వేరే వాడిని పెట్టుకుంటాం అదేవిధంగా ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గంలో తిరగకపోయినా నియోజకవర్గనికి రాకపోయినా నియోజకవర్గ సమస్యలు అసెంబ్లీలో వినిపించకపోయినా పనిచేయని ఎమ్మెల్యేలను తీసేసే పరిస్థితి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవాళ మా నియోజకవర్గంలో సమస్య వస్తే ఎక్కడికి వెళ్లాలో ఎవరిని కలవాలో తెలియని పరిస్థితిలో గజ్వేల్ ప్రజలు ఉన్నారు అన్నారు గజ్వేల్ లో ఏడ ఏసిన గొంగడి అక్కడే ఉందన్నారు ఇంకా పెండింగ్ లోనే మల్లన్న సాగర్ బతుకులు ఉన్నాయన్నారు. ఇలా అనేక సమస్యలు గజ్వేలు లో ఉన్నాయి కాబట్టి అందుకే ఎమ్మెల్యే అయినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ కి రావాలని చెప్పేసి గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోవాలని చెప్పేసి చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, వెంకటరెడ్డి, దేవేందర్, జిల్లా నాయకులు కోదండమ్, శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, సుమతి, నాయకులు ఐల మహేందర్, పంజాల వెంకటేష్ గౌడ్, బారు అరవిందు, యువ మోర్చా నాయకులు కరుణాకర్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, రంగంపేట లక్ష్మణ్, కోమటిబండ నవీన్, స్వామి, రమేష్ మహిళా మోర్చా నాయకులు నీరజ, మమత, భక్తమాల, స్వరాజ్యలక్ష్మి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు

### -సకల సౌకర్యాలతో గజ్వేల్ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్: 19 మార్చి**
**( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కొంతమంది అల్లరిముఖలు చేసిన అనుచిత మరియు అసభ్య కర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తాళాలు పగలగొట్టి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన అల్లరిముకలపై గజ్వేల్ పోలీస్ స్టేషన్లో చట్టారిత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కంప్లైంట్ ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. కెసిఆర్ గత పది సంవత్సరాల పరిపాలన కాలంలో గజ్వేల్ నియోజకవర్గంలో ఉచిత పేద పిల్లలు చదువుకోవడానికి హాస్టల్ వసతులను కల్పిస్తూ ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణం చేశారన్నారు. గజ్వేల్ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి నిర్మాణాలను చేశారన్నారు. గజ్వేల్ నుండి ప్రతి గ్రామానికి ప్రతి పట్టణానికి అనుసంధానంగా రైతుల పండించిన పంటలను తరలించడానికి సులువుగా రవాణా చేసుకోవడానికి డబుల్ రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గజ్వేల్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు. గజ్వేల్ నడిబొడ్డున పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధునాతనమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేశారన్నారు. గజ్వేల్లో పరిపాలన సౌలభ్యం కోసం సమీకృత కార్యాలయం, ఆహ్లాదమైన వాతావరణం కోసం అర్బన్ పార్క్, విశాలమైన రోడ్లు, దోమల నివారణకు 150 కోట్ల రూపాయలతో యూజీడిని నిర్మాణాలు, బస్టాండ్ ల నిర్మాణాలు, డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు పది సంవత్సరాల కాలంలో పదివేల కోట్ల అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం కెసిఆర్ హయాంలో అభివృద్ధిలో 50 సంవత్సరాలు



ముందుకెళ్లిందన్నారు. కెసిఆర్ గజ్వేల్ యొక్క రూపు రేఖలను మార్చారన్నారు. గజ్వేల్ కు రైలు సౌకర్యం కల్పించిన ఘనత కెసిఆర్ ది అన్నారు. కానీ కొంతమంది సన్నాసులు మూరు?లకు అది అర్థం కావడం లేదని తెలిపారు. కొంతమంది మూరు?లకు పచ్చ కామెర్లు వచ్చి ఏం మాట్లాడాలో తెలవక, ఏం చేయాలో తోచక పిరికిపందల్లాగా వచ్చి దాడి చేయుడానన్ని తీవ్రంగా ఖండించారు. మూర్ఖులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్న ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది మీకు దమ్ము ధైర్యం ఉంటే గజ్వేల్ నియోజకవర్గనికి పదివేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అది చేయడం మీకు చేతకాదు మీరు అసమర్థ దద్దమ్మలు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు అధికారంలో ఉండి 114 లక్షల కోట్ల అప్పుచేసి నరేంద్ర మోడీ గజ్వేల్ కు ఏం చేశారు చెప్పాలన్నారు. అప్పు చేసిన నరేంద్ర మోడీని ఏమని పిలవాలని చెప్పాలన్నారు. మెదక్ జిల్లాలో ఎంపీ పార్లమెంటు గెలిచిన రఘునందన్ రావు ఉమ్మడి మెదక్ జిల్లాకు ఏమి అభివృద్ధిని కార్యక్రమాలు చేపట్టారు ఈ అల్లరి ముఖాలు చెప్పాలన్నారు. మీకు దమ్ము ఉంటే మీ ప్రధానమంత్రి మీద, మీ రఘునందన్ రావు మీద దాడి చేయాలన్నారు. చేతకాకుండా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ఇది మానుకోవాలన్నారు లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.



# వైభవంగా శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం

వలిగొండ మార్చి 19 ప్రజాకలం:

మండల పరిధిలోని మాందపురం గ్రామంలోని శ్రీ పద్మావతి గోదాసమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం 17వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా,కన్నులకు ఇంపుగా వేద పండితులు యాదాద్రి దేవస్థాన విశ్రాంత ప్రధాన అర్చకులు కారంపొడి నర్సింహ్మాచార్యులు,ఆలయ అర్చకులు సేనా పతి వెంకటరమణచార్యుల సమక్షంలో మంత్రోత్సరణల మధ్య స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణానికి ఆలయ నిర్మాణ దాత సోలిపురం ప్రభాకర్ రెడ్డి,సోలిపురం వెంకటరెడ్డి, భూపాల్ రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను, పట్టువస్త్రాలు స్వామి అమ్మవార్లకు సమర్పించారు. స్వామివారి కళ్యాణంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం భక్తులకు కనువిందు కలిగించే విధంగా మహిళ కోలాటబృందాలు,ఆట పాటల నడుమ,సన్నాయి వాయిద్యాల నడుమ బ్యాండ్ మేళాలతో,డప్పు చప్పుళ్లతో ఘనంగా జరిపారు.

అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సొలిపురం సాగర్ రెడ్డి,సోలిపురం రాం రెడ్డి,చెన్నారెడ్డి,పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి, గ్రామ స్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





# విధులకు హాజరు కాకుంటే కఠిన చర్యలు

## - సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తప్పవు
## - సీనియర్ అసిస్టెంట్ మానసకి,ఫార్మసిస్ట్ జగదీష్ కు శోకాజ్ నోటీసులు జారీ
## - ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి - జిల్లా కలెక్టర్ హనుమంతరావు



వలిగొండ మార్చి 19 ప్రజాకలం:

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్స్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది అబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు. వైద్యుల సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్మసిస్ట్ జగదీష్ కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అత్యవసర విభాగంలో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు..సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉ ంచాలన్నారు.హాస్పటల్ కు వచ్చిన పేషెంట్లను టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు,ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు.



# నెరవేరిన దళితుల చిరకాల కళ

## - అసెంబ్లీలో వర్గీకరణ బిల్ ఆమోదం
## - నేతల ఫోటోలకు పాలభిషేకం



కంటోన్మెంట్ మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయడంతో దళితుల చిరకాల స్వప్నం సహకారమైంది. ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ, ఎంఆర్పీఎస్ నేత మంద కృష్ణ చేసిన 30 ఏళ్ల పోరాటంకు ఫలితంగా ఈ బిల్ అమల్లోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బోయిన్ పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ స్పష్టం చేశారు.

అసెంబ్లీ లో బిల్ ఆమోదం చేసిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ దళిత నాయకులు అందరు కలిసి బోయిన్ పల్లి మార్కెట్ వద్ద డి.బిదేవేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్, సోనియా గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలతో అభిషేకం చేశారు. అనంతరం డప్పు వాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వనికి దళిత నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మల్లా రెడ్డి దంపతుల 49 వ పెళ్లి రోజు వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టింకు గౌడ్

కంటోన్మెంట్ మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

మాజీ మంత్రి మల్లా రెడ్డి,కల్పన రెడ్డిల 49వ పెళ్లి రోజు పురస్కరించుకొని టింకు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం చేస్తూ అంచెలంచలుగా ఎదిగి విద్యాలయాలు నిర్మించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని స్పష్టం చేశారు. మరో వైపు రాజకీయాల్లో రానించి తన కంటూ ప్రత్యేక తను చాటుకున్నారని వెల్లడించారు. పిల్లలు పెద్దలు అన్న వ్యత్యాసం లేకుండా కల్మషం లేని నేత, ముక్కు సూటి తనం ఆయన సొంతమన్నారు. ఏడాది పాటు వేడుకలు నిర్వహించేందుకు మల్లా రెడ్డి ఏర్పాట్లు చేశారు. పెళ్లి రోజు సందర్భంగా టింకు, ఆయన తల్లిదండ్రులు దయానంద్ గౌడ్, హేమలతలు సమక్షంలో కేక్ కట్ చేసి మల్లా రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ స్థానిక నాయకులు కార్యకర్తలు, మల్లారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

మల్కాజిగిరి,మార్చ్19(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర శాసన సభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల నాచారం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్ట రూపం దాల్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పుల నాగరాజు మరియు చిదురల యకస్వామి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ 30 సంవత్సరాలు పోరాటం చేసి మాదిగ జాతిని గెలిపించిన ప్రజానాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడెల్లి రామకృష్ణ,నల్ల బాబు, ఏర్పుల నర్సింగ్ రావు, చిటకొరి అశోక్,కొమ్మగల్ల నవీన్,పొన్నాల మూర్తి,ఎండి ఫిరోజ్,పొన్నాల మహేందర్, మీంద్రాల స్వామి,హరిబాబు బిజెపి నాయకుడు మల్క ప్రకాష్,ఆర్కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మల్కాజిగిరి,మార్చ్19,(ప్రజా కలం ప్రతినిధి)

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు,ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును ఆమోదించినందుకు బుధవారం ఆనంద్ బాగ్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,చంద్ర శేఖర్,బీకే శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్,పంజా శ్రీనివాస్ యాదవ్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,బాబు,సురేష్ సింగ్,సనాది శంకర్, ఫరీద్ సయ్యద్ మబ్బు,నహీం ఖాన్, ఫారూఖ్,ఇస్తారి, రామచందర్,శారదా, ఆశా,కనక లక్ష్మి, లాస్య,పిట్టల నాగరాజు,మంద భాస్కర్, ఆర్వా రాజు,సీరిగిరి రాజు,కన్నా, తదితరులు పాల్గొన్నారు.



# జమిలి ఎన్నికలపై కేంద్రం కసరత్తు

## -ఒక దేశం,ఒకే ఎన్నిక' పై అవగాహన
## -బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ



వేములవాడ మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి)

జమిలి ఎన్నికలపై కేంద్రం కసరత్తు చేస్తుందని,ఒకే దేశం,ఒకే ఎన్నికపై అవగాహన కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో ఏర్పాటు చేయడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన బిజెపి నాయకుల వ్యూహాత్మక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ 1947 నుండి 1960 వరకు దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయని, గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తర్వాత ఆపివేయడం జరిగిందని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో శాసన సభ, లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరపడం వల్ల రాష్ట, దేశ వృథా ఖర్చులు తగ్గి అభివృద్ధిలో ముందుకు వెళ్లాల్సి ఉ ంటుంది కాబట్టి ఈ కార్యక్రమం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గరిపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా ప్రతీ బిజెపి కార్యకర్త ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త సత్తయ, బండ మల్లేశం, వైభవ్ బాలరాజు, వివేక్ రెడ్డి, శ్రీనివాన్,మనోజ్, యశ్వంత్, సాయి,శ్రీనివాస్, సగ్గు రాహూల్, లక్ష్మణ్, శేఖర్, వెంకటేష్,నరేష్,మలేశం యాదవ్, శ్రీకాంత్ అన్ని బూత్ ల అధ్యక్షులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరం ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

## - మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి
## -ప్రధాన కార్యదర్శిగా పుంజాల హేమంత్ గౌడ్
## -జర్నలిస్టు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా
## -విలువలతో కూడిన జర్నలిజానికి అందరూ కృషి చేయాలి
## -మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి



మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా కట్టె కొమ్ముల జగన్ రెడ్డి



ప్రధాన కార్యదర్శిగా పుంజాల హేమంత్ గౌడ్

మహేశ్వరం, మార్చి 19 (ప్రజా కలం ప్రతినిధి) జర్నలిస్ట సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుంజాల హేమంత్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండ లంలో బుధవారం నాడు మహేశ్వరం మండల జర్నలిస్టులు అందరూ కలిసి మహేశ్వరం జర్నలిస్టుల మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టే కొమ్ముల జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు ఒత్తుల రఘుపతి, దోమ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపతి, యాదగిరి రెడ్డి మహేశ్వరం జర్నలిస్టులు అందరికీ పలు సూచనలు చేశారు. సీనియర్ జర్నలిస్టుల సలహా తీసుకుంటూ విలువలతో కూడిన జర్నలిజానికి కృషి చేయాలని అన్నారు. త్వరలో మహేశ్వరం ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జగన్ రెడ్డి, హేమంత్ మాట్లాడుతూ మహేశ్వరం జర్నలిజం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తమ కృషి నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి వేముల కృష్ణ, సాక్షి రాజ్ కుమార్, మన తెలంగాణ మూడావత్ కబీర్, సూర్య పాల జనార్దన్, ప్రజా తంత్ర గాజుల నర్సింహా రావు ,ప్రజా కలం తడక నర్సింహా, టి న్యూస్ శ్రీను, హెచ్ఎంటీవీ సాయి ,సామాజిక తెలంగాణ బంటు వెంకటేష్ , క్రైమ్ మిర్రర్ వెంకటేష్, ఐ డి టీవీ రాజేశ్వరి, మహా టీవీ పి నర్సింహా సివిఆర్ భీమ్లా నాయక్ ,ఐ న్యూస్ రాఘవేందర్ చారి ,దిశ ప్రశాంత్,సాక్షి అబిలాష్, నగర నిజం ఒత్తుల భాస్కర్, ఆదాబ్ హైదరా బాద్ ప్రభాకర్, ఏ బి ఎన్ సంతోష్, నవ తెలంగాణ శేఖర్, మన తెలంగాణ సుదీర్,ఎన్ టీవీ కేదార్ ,6 టీవీ రాజేష్, 99 టీవీ ప్రవీణ్,వన్ టీవీ రాము,అక్షర విజేత చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాజేం దర్ ,వార్త మిర్రర్ సంతోష్,బిగ్ టీవీ శివ, విశ్వంబర నాగేష్ తదితరులు పాల్గొన్నా రు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com